పేజీలు :12
వెల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com
# మీడియా టుడే
CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham
సంపుటి : 01 సంచిక : 129 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 10-8-2026 పేజీలు 12 వెల 5/-

## లాల్‌దర్వాజ కాడా అదిరె బోనాల బాజా!

**ఘనంగా మహంకాళి అమ్మవారి ఉత్సవాలు**
**ప్రభుత్వం తరఫున సురేఖ, పొన్నం పట్టువస్త్రాలు**
**దర్శించుకున్న బండి, దత్తాత్రేయ, కేటీఆర్, కవిత**
**ఆలయంలో సీపీ సజ్జనార్ పూజలు**
**దర్బార్ మైసమ్మ ఆలయంలో కిషన్‌రెడ్డి పూజలు**
**హైదరాబాద్‌లో వాడవాడలా బోనాల కోలాహలం**



**చాంద్రాయణగుట్ట, మీడియా టుడే**
మొక్కుల్లో భాగంగా కోళ్లు, యాటలు తెగాయ్! ఆ వెంటనే డోలు, సన్నాయిల నడుమ శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు! చెర్నాకోలలతో పోతరాజులు విన్యాసాలు చేశారు! దారిపొడుగునా భారీ హోర్డింగులు.. ప్రత్యేక వేదికలపై జానపద నృత్యాలు, ఎల్ఈడీ స్క్రీన్లపై ఆ దృశ్యాలు పాదచారులను కట్టిపడేశాయ్: అన్నింటికీ మించి డీజేల్లో అమ్మవార్ల పాటలు హోరెత్తించాయ్! ఆట బొమ్మలు, బుడగలు పట్టుకొని పిల్లల కేరింతలు.. సంప్రదాయ వస్త్రాలు ధరించి నెత్తిన బోనమెత్తుకొని కదిలిన మహిళలు, యువతులు .. ఇలా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా భాగ్యనగరంలోని అమ్మవార్ల ఆలయాలన్నీ జన జాతరతో హోరెత్తాయ్! ఆషాఢ మాసం చివరి ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యల్లో భక్తుల కోలాహలం కనిపించింది. రాజకీయ, సినీ ప్రముఖులు బోనాల ఉత్సవాల్లో పాల్గొని సందడి చేశారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా పాతబస్తీ లాల్ దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి బోనాల జాతర అత్యంత వైభవంగా జరిగింది.

# నా పాడె మోస్తాడనుకున్నా

**- పెద్ది సుదర్శన్ రెడ్డిని కోల్పోవడం దురదృష్టకరం**
**- ఆయన కుటుంబానికి అండగా ఉంటాం: కేసీఆర్ - సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులకు పరామర్శ**
**- బీఆర్ఎస్ తరఫున రూ.2.25 కోట్ల సాయం అందజేత**

**నర్సంపేట/నల్లబెల్లి, ఆగస్టు 9 మీడియా టుడే**
'పెద్ది సుదర్శన్‌రెడ్డి నా ధైర్యం.. నా పాడె మోస్తాడనుకున్నా. అలాంటి నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరం' అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం కేసీఆర్ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని దివంగత నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి స్వగృహానికి వచ్చి.. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి.. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమం, పార్టీ నిర్మాణం, ప్రజా జీవితంలో సుదర్శన్‌రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. తనకు అత్యంత సన్నిహితుడిగా, నమ్మకమైన సహచరుడిగా ఉన్న సుదర్శన్‌రెడ్డి ఇక లేరన్న విషయాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందన్నారు. ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాగా, భారీ కాన్వాయ్‌తో ఆదివారం సాయంత్రం 3.40 గంటలకు నల్లబెల్లికి చేరుకున్న కేసీఆర్.. పెద్దసంఖ్యలో జనం గుమిగూడటంతో కారు దిగడానికి ఇబ్బంది పడ్డారు. అనంతరం పోలీసులు వారిని నియంత్రించి కేసీఆర్‌ను ఇంట్లోకి పంపించారు. కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ తరఫున రూ. 2.25కోట్ల ఆర్థిక సాయాన్ని కేసీఆర్ అందజేశారు. ఇందులో రూ.2 కోటు సుదర్శన్‌రెడ్డి పిల్లల కోసం, రూ.25 లక్షలు ఆయన తల్లి బాగోగుల కోసం అందించారు. కేసీఆర్ రాక సందర్భంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినా.. కార్యకర్తలు ఒక్కసారిగా ఆయనను చూసేందుకు ఎగబడడంతో పరిస్థితి అదుపు తప్పింది. దీంతో కేసీఆర్ కాన్వాయ్ వెనుక ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వాహనం అద్దం ధ్వంసమైంది. నల్లబెల్లిలో భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు కేసీఆర్‌ను చూసేందుకు ముందుకు దూసుకురావడంతో 20 నిమిషాలపాటు కేసీఆర్ కారులోనే ఉండాల్సివచ్చింది. తిరుగు ప్రయాణంలో బస్టాం డ్ కూడలికి చేరుకోగానే ఓ వ్యక్తి కేసీఆర్‌ను దూషించారు. దీంతో తట్టుకోలేని కార్యకర్తలు అతనిపై దాడి చేశారు. కేసీఆర్ వెంట శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, పార్టీ నేతలు ఉన్నారు.



# ఆదివాసీ గిరులు.. అవకాశాల గనులు

**గిరిజనులు లబ్ధిదారులు కాదు.. అభివృద్ధి భాగస్వాములు**
**పాడేరు, అరకు, లంబసింగి.. కశ్మీరు కంటే బాగుంటాయ్**
**మన మన్యంలోనూ కుంకుమ పువ్వు, అవకాడో సాగు**
**ప్రతి ఆదివాసీ కుటుంబానికి పక్కా ఇల్లు.. ప్రతి ఇంటికీ కుళాయి**
**వారి సంక్షేమానికి 4,764 కోట్లు**
**వెయ్యి కోట్లతో అడవితల్లికి బాటలు**
**డోలీ మోతలు లేకుండా ఫీడర్ అంబులెన్స్‌లు**
**రాష్ట్రంలో గిరిజనులకు 3 జిల్లాలు,9 ఐటీడీఏలు, కార్పొరేషన్**
**వీటన్నిటినీ అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు**
**బెజవాడ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో సీఎం ఉద్ఘాటన**



**విజయవాడ, ఆగస్టు 9 మీడియా టుడే**
గిరిజనులు ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు కారని.. వారంతా అభివృద్ధి భాగస్వాములని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆదివాసీ ప్రాంతాలు వెనకబడినవి కావని, అపారమైన అవకాశాలు ఉన్న ప్రదేశాలని తెలిపారు. విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవానికి సీఎం హాజరయ్యారు. ఆయనకు గిరిజన మహిళలు, విద్యార్థులు థింసా నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడారు. గిరిజనులు ప్రకృతిని దేవతగా, అడవిని అమ్మగా ఆరాధించి సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటున్నారని కొనియాడారు. వారు స్వచ్ఛమైన మనుషులని.. వారికి చేయూతనిచ్చి, చైతన్యం తీసుకురావాలని పిలుపిచ్చారు. రాష్ట్రంలోని 27.39 లక్షల మంది గిరిజన జనాభా సంక్షేమం కోసం ఈ ఏడాది రూ.4,764 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. 'ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే గిరిజనులను అభివృద్ధిలోకి తీసుకురావడం కష్టం కాదు. గిరిజన ప్రాంతాలకు అనుసంధానం పెంచాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 2,036 గిరిజన ఆవాసాలకు రహదారులను అనుసంధానించాం. ప్రతి ఆదివాసీ కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మిస్తాం. గిరిజనుల ఇళ్లపై సోలార్ పలకలను ఏర్పాటు చేస్తాం. రూ.1,000 కోట్లతో అడవితల్లికి బాటలు వేస్తున్నాం. 2027 డిసెంబరు నాటికి ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా తాగునీటిని అందిస్తాం. డోలీ మోతలు లేకుండా ఫీడర్ అంబులెన్స్‌లు, 108, 104 అంబులెన్స్‌లు ఏర్పాటు చేస్తున్నాం. మారుమూల గ్రామాల్లో సెల్‌సిగ్నల్స్ ఉండేలా టెలికమ్యూనికేషన్స్‌తో ఎంవోయూ చేసుకున్నాం. దేశంలో ఎక్కడా గిరిజనుల కోసం మూడు జిల్లాలు లేవు. తొమ్మిది ఐటీడీఏ సెంటర్లు, గిరిజన కార్పొరేషన్ కూడా ఉన్నాయి. వీటన్నిటినీ అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు' అని స్పష్టంచేశారు. అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను, కీర్తిని తెలియజేసేలా భోగాపురం విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టామన్నారు. థింసా మొన్నటి వరకు నృత్యం మాత్రమేనని.. ఇప్పుడు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కిందని తెలిపారు. గిరిజనులు ఒకప్పుడు పోడు వ్యవసాయం చేసేవారని, ఇప్పుడది ఆగిందన్నారు. ఈ సందర్భంగా గిరిపుత్రుల అభివృద్ధికి 19 సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నారు. సీఎం ఇంకా ఏం చెప్పారంటే..

**గిరిజన విద్యార్థులకు 650 కోట్లు**
రాష్ట్రంలో 4.92 లక్షల మంది గిరిజన విద్యార్థులు ఉన్నారు. తల్లికి వందనం పథకం కింద వారికి రూ.650 కోట్లు అందజేశాం. ఒకప్పుడు ప్రైవేటు స్కూళ్లకు వెళ్లే వాళ్లంతా కూటమి ప్రభుత్వం వచ్చాక రివర్స్ గేర్‌లో ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో ఐఐటీ ఆలిండియా పరీక్షలు పెడితే మొదటిసారి 21 మంది గిరిజన విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఆ అనుభవంతో విశాఖపట్నం మేకవానిపాలెంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి 600 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. వారిలో కనీసం 100 మంది విద్యార్థులు ఆలిండియా పరీక్షల్లో ఉత్తీర్ణులై చరిత్ర సృష్టించాలి. ఆదివాసీ విద్యార్థులను ఏఐ వరకు తీసుకెళ్లడానికి చెన్నై ఐఐటీతో ఎంవోయూ కుదుర్చుకున్నాం. త్వరలోనే గిరిజనులకు ఇంటి వద్దే వైద్యం చేయిస్తాం. గిరిజన ప్రాంతాల్లో ఉంటున్నవారిలో ఎనీమియా ఎక్కువగా ఉంది. ఈ లోపాన్ని త్వరలో నివారిస్తాం. బాధితులకు రూ.10 వేల పింఛన్ ఇస్తున్నాం. గిరిజన ప్రాంతాల నుంచి ప్రకృతి సహజసిద్ధమైన ఉత్పత్తులకు బెస్ట్ బ్రాండ్‌ను తీసుకొస్తాం. సీతంపేట పసుపు, రంపచోడవరం రబ్బరు, పార్వతీపురం పైనాపిల్, తేనె, తాటిబెల్లానికి ప్రపంచ గుర్తింపు, బ్రాండింగ్ తీసుకొస్తాం. చక్కెర తినే రోజులు పోతున్నాయి. తాటిబెల్లమే కదా అనుకోవద్దు. అది ఆరోగ్యానికి మంచిది. కాఫీ, టీ తాగాలంటే తాటిబెల్లం వేసుకునే రోజులు వస్తాయి. గిరిజనులకు సహకరించే అందరినీ దేశం నలుమూలల నుంచీ రప్పించి ఎంవోయూలు చేసుకున్నాం. మన్యం ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఆదివాసీ ఇల్లు ఓ అతిథి గృహం కావాలి. మన్యంలో సుందర ప్రాంతాలు ఉన్నాయి. పాడేరు, అరకు, లంబసింగి.. కశ్మీరు కంటే బాగుంటాయి. కుంకుమపువ్వు, అవకాడో పంటలు కశ్మీరులోనే కాదు.

## యువత భవిష్యత్తు కంటే పదవి ముఖ్యం కాదు

**జెన్‌జీని తప్పుదోవ పట్టించే యత్నాలు: ధర్మేంద్ర ప్రధాన్**



**భువనేశ్వర్, ఆగస్టు 9: మీడియా టుడే**
నీట్ పేపర్ లీకేజీ ఆందోళనల సమయంలో 'జెన్‌జీ'ని కొంత మంది తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని కేంద్ర మాజీ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. అలా జరగకూడదనే ఉద్దేశంతోనే తాను మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు. యువత భవిష్యత్తు కంటే తనకు పదవి ముఖ్యమేం కాదని పేర్కొన్నారు. శనివారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని జీఎం వర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడారు. యువత కంటే మంత్రి పదవి ముఖ్యమైనదేమీ కాదని పేర్కొన్నారు.

## ఈ-20తో దేశ ఆర్థిక వ్యవస్థకు చేటు: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 9: మీడియా టుడే**
ఈ20 పెట్రోలు విధానం దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టాన్ని కలిగించే అవకాశం ఉందని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. ఇంజన్లు దెబ్బతింటాయన్న భయంతో ప్రజలు పెట్రోలు కార్లు కొనడం మానేశారని తెలిపారు. ఇథనాల్ విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. లేకపోతే అది ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తుందని 'ఎక్స్'లో ఆదివారం చేసిన పోస్టులో ఆయన పేర్కొన్నారు. ఈ20 పెట్రోలుకు వ్యతిరేకంగా పంజాబ్ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించిందని, గోవా, గుజరాత్, జమ్మూ, కశ్మీర్‌లోని ఆప్ ఎమ్మెల్యేలు కూడా ఇదే తరహా తీర్మానాన్ని ఆయా రాష్ట్రాల అసెంబ్లీల్లో ప్రవేశపెడతారని చెప్పారు. ఇథనాల్ కలిపిన పెట్రోలును ప్రోత్సహించాలని భావిస్తే దానిని తక్కువ ధరకే విక్రయించాలని సూచించారు.

## బీజేపీకి లాభం చేకూర్చేలా మాట్లాడకండి

**పార్టీ నేతలకు కేసీ వేణుగోపాల్ సూచన**



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 9: మీడియా టుడే**
బీజేపీకి లాభం చేకూర్చే లేదా సంతుష్ట పరిచే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని, మీడియాతో మాట్లాడే సమయంలో జాగ్రత్తగా మసలుకోవాలని కాంగ్రెస్ నేతలకు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ ఇటీవల పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై చేసిన వ్యాఖ్యల పట్ల కేరళలోని అలప్పుజలో కేసీ వేణుగోపాల్ స్పందించారు. రాహుల్‌ను వేలెత్తి చూపినా లేక ఆయన గురించి ప్రతికూల వ్యాఖ్యలు చేసినా ఎక్కువగా సంతోషించేది బీజేపీయేనన్నారు. మహారాష్ట్రలో శుక్రవారం శశిథరూర్ మాట్లాడుతూ రాహుల్ చేపట్టిన ఛత్రోంకీ గూంజ్ (విద్యార్థుల చైతన్య యాత్ర).. కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం స్థాయిలో యవతను ఆకట్టుకోలేకపోయిందన్నారు. అయితే, థరూర్ ఉద్దేశపూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేశారని తాను భావించడం లేదని వేణుగోపాల్ స్పష్టంచేశారు. ఇక 'విదేశీ విరాళాల సవరణ బిల్లు'ను పార్లమెంట్‌లో ప్రవేశపెడితే, కాంగ్రెస్ తోపాటు విపక్షాలన్నీ కలసికట్టుగా అడ్డుకుంటాయని చెప్పారు.

## మమత కారుపై చెప్పులతో దాడి

**బందిపోటు రాణి అంటూ నినాదాలు**
**ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఘటన**



కోల్‌కతా, ఆగస్టు 9: తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారుపై గుర్తు తెలియని వ్యక్తులు చెప్పులు, రాళ్లు, వాటర్ బాటిళ్లు విసిరారు. బురద చల్లారు. దీదీ కారును చుట్టుముట్టి బందిపోటు రాణి అంటూ నినాదాలు చేశారు. ఘటన ఉత్తర 24 పరగణాల జిల్లాలో జరిగింది. ఇటీవల పోలీస్ కస్టడీలో మృతిచెందిన బిర్జు అనే టీఎంసీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తుండగా మమతపై ఈ దాడి జరిగింది. కారు కిటికీ అద్దాలు మూసి ఉండకపోతే తన తల పగిలిపోయి ఉండేదని దీదీ చెప్పారు. తాను వస్తున్నట్లు పోలీసులకు చెప్పినా సువేందు అధికారి ప్రభుత్వం రక్షణ కల్పించలేదని ఆమె ఆరోపించారు. మరోవైపు దాడి ఘటనను బీజేపీ ఖండించింది. ఉద్రిక్తతలు రెచ్చకొట్టేందుకే మమత వెళ్లారని, స్థానికులు నిరసన తెలిపారని ఆరోపించింది. ఇలాంటి దాడులను బీజేపీ సమర్థించదని పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు సమిక్‌భట్టాచార్య స్పష్టం చేశారు.

# జెన్ జీలను చూస్తుంటే ముచ్చటేస్తోంది

**హిందూ సమాజం వారిని స్ఫూర్తిగా తీసుకోవాలి**
**రంజాన్‌కు 33 కోట్లు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం..**
**బోనాల పండగకు 20 కోట్లు విదిల్చింది**
**హిందువుల కోసం బరాబర్ ప్రశ్నిస్తా: సంజయ్**



**హైదరాబాద్ ఆగస్టు 9: మీడియా టుడే**
హిందువుల కోసం బరాబర్ ప్రశ్నిస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. 'రంజాన్ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్లు ఇచ్చింది. వారికి ఎందుకిచ్చారని నేను అడగడం లేదు. కానీ 80 శాతం ఉన్న హిందువుల పండుగకు కేవలం రూ.20 కోట్లు విదిలిస్తారా? హైదరాబాద్‌లో 3,400 ఆలయాలుంటే ఈ నిధులు ఏం సరిపోతాయ'ని మండిపడ్డారు. బోనాల ఉత్సవాలకు ఆలయాల్లో కనీస సౌకర్యాలు సమకూర్చలేదని, అభివృద్ధి గురించి తాము మాట్లాడితే మతం రంగు పులుముతారా అని ప్రశ్నించారు. జెన్ జీల తీరు చూస్తుంటే ముచ్చటేస్తోందని, హిందూ సమాజం వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. జెన్ జీలు ఆకాశంలోకి రాకెట్లను పంపడమే కాదు, హిందూ సనాతన ధర్మం కోసం కూడా మాట్లాడుతున్నారన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆదివారం సంజయ్.. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి, భాగ్యలక్ష్మి, ఉప్పుగూడ మహంకాళి, సైదాబాద్ కుర్మగూడలోని నల్లపోచమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. బోనం ఎత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ లక్ష మంది భక్తులు సందర్శించుకునే లాల్ దర్వాజా అమ్మవారి ఆలయంలో బోనాల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రూ.5.50 లక్షలు మంజూరు చేయడం దారుణమని విమర్శించారు. ఒవైసీ బాధ పడతారనే ఈ ఆలయానికి ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. హిందూ ధర్మమంటే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు భయం పట్టుకుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని మోసపూరిత చరిత్ర కాంగ్రెస్‌ది అని ధ్వజమెత్తారు. 'నేను గత జీహెచ్ఎంసీ ఎన్నికలప్పుడు భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటే హేళన చేసిన కేటీఆర్ ఇప్పుడు అమ్మవారిని దర్శించుకున్నారు. కేటీఆర్‌లాంటి మూర్ఖుడికి కూడా జ్ఞానోదయం కలిగించిన మహాశక్తి భాగ్యలక్ష్మి అమ్మవారు' అని సంజయ్ వ్యాఖ్యానించారు.

# లాల్ దర్వాజా బోనాలు: అత్యాధునిక

# @× AI నిఘా బహుళ-స్థాయి భద్రతా ఏర్పాట్లు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 09:** ఆషాడ బోనాల ఉత్సవాల సందర్భంగా, ఆదివారం నాడు లాల్ దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి ఆలయం వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఐపిఎస్ (IPS) పరిశీలించారు. తనిఖీ అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఉత్సవాల కోసం ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో 48 గంటల పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని తెలిపారు. భక్తుల సహకారంతో వేడుకలు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ (AI) సాంకేతికతను వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు; ముఖ్యంగా దొంగలు మరియు చైన్ స్నాచర్లను త్వరగా గుర్తించేందుకు ఏఐ-ూ× ఆధారిత కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. బందోబస్తు విధుల్లో భాగంగా మొత్తం 2,400 మంది పోలీసు సిబ్బందిని రెండు షిఫ్టులలో మోహరించారు. అదనంగా, భక్తుల భద్రత కోసం ఆలయాల వద్ద స్థిరమైన పోలీస్ పికెట్లతో పాటు 'షీ టీమ్స్' (SHE Teams) మరియు క్రైమ్ టీమ్‌లను కూడా రంగంలోకి దించారు. ఆలయ ప్రాంగణంలో మరియు ఊరేగింపు మార్గాల్లో డ్రోన్లు, అదనపు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు కూడా సీపీ (CP) తెలిపారు. భద్రతను కేంద్రస్థాయిలో పర్యవేక్షించేందుకు లాల్ దర్వాజాలోని యూనియన్ బ్యాంక్ సమీపంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అదనపు సీపీ (క్రైమ్స్) శ్రీనివాస్ (IPS), అదనపు సీపీ (శాంతిభద్రతలు) తఫ్సీర్ ఇక్బాల్ (IPS), జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్ (IPS), చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్ (IPS), ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, CAR హెడ్‌క్వార్టర్స్ డీసీపీ ఆర్. వెంకటేశ్వర్లు, డీసీపీలు శ్రీనివాస్, శ్రీమతి లావణ్య మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 09:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శక్తి స్వరూపిణి, లాల్ దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, ఐకమత్యంతో, సౌభాగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుస్తూ, మన సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటుతూ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

# బంజారా సంస్కృతి మన గర్వం మన గుర్తింపు

### నాగార్జునసాగర్ నియోజకవర్గం

### - హాలియా టౌన్‌లో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు



**9-08-26 హాలియా టౌన్, నల్లగొండ జిల్లా, మీడియా టుడే రిపోర్టర్**
మన బంజారా సంస్కృతి, సంప్రదాయాలు,ఆచారాలను కాపాడుతూ వాటి గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెప్పేలా నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో ఆంగోతు భగవాన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, భోగ్ బండార్, శ్రీబుడియా బాపు పిఠాధిపతి భగవాన్ నాయక్ గారు కార్యక్రమం చేశారు. మేరామా యాడిలను స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తీజ్ ఎండుగ కేవలం ఒక పండుగ కాదుఅది మన బంజారా ఆత్మగౌరవానికి ప్రతీక!అది మన తల్లిదండ్రులు అందించిన సంస్కృతికి ప్రతిబింబం! అది మన భవిష్యత్ తరాలకు అందించాల్సిన వారసత్వం! మన సంస్కృతి కోసంమన సంప్రదాయాల కోసంమన బంజారా సమాజ ఐక్యత కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకత్వం బుడియా బాపు పిఠాధిపతి అంగోత్ భగవాన్ నాయక్ అని తీజ్ ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ పాండు నాయక్ అన్నారు.

# స్త్రీనిధి ఉమ్మడి జిల్లా డైరెక్టర్‌గా ఎన్నికైన హీనా బేగంకు ఘన సన్మానం

### మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తా: హీనా బేగం

### ఆమె ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన గ్రామ పెద్దలు, ప్రజలు

**నాగల్గిద్ద, ఆగస్టు 09:** ఉమ్మడి జిల్లా స్త్రీనిధి క్రెడిట్ సహకార సమైక్య డైరెక్టర్‌గా కొత్తగా ఎన్నికైన హీనా బేగంను నాగల్గిద్ద మండలం ఔదత్పూర్ గ్రామ పెద్దలు, మహిళలు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో హీనా బేగంకు శాలువా కప్పి, పూలమాలలు వేసి గ్రామస్థులు తమ ఘన స్వాగతాన్ని, శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఔదత్పూర్ గ్రామ పెద్దలు, మహిళలు మాట్లాడుతూ... నాగల్గిద్ద మండలం ఎస్గి గ్రామానికి చెందిన హీనా బేగం ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ, అందరికీ అందుబాటులో ఉంటారని కొనియాడారు. స్త్రీనిధి ఉమ్మడి జిల్లా డైరెక్టర్‌గా ఆమె ఎన్నిక కావడం తమ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. హీనా బేగం నాయకత్వంలో మహిళా సంఘాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని, అర్హులైన ప్రతి మహిళకు స్త్రీనిధి ద్వారా లోన్లు మరియు ఆర్థిక సహాయం అందుతుందని తాము నమ్ముతున్నట్లు ప్రజలు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం సన్మాన గ్రహీత హీనా బేగం మాట్లాడుతూ... మహిళా సంఘాల బలోపేతానికి, ఉమ్మడి జిల్లా స్త్రీనిధి సహకార సమైక్య సమగ్ర అభివృద్ధికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే తన పదవిని వినియోగిస్తానని స్పష్టం చేశారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసంతి శంకర్, మాజీ ఉపసర్పంచ్ శివాజీ రావు, మైనార్టీ నాయకులు యూసఫ్, గ్రామ పెద్దలు శాంతప్ప, వి వో ఎ జీతప్ప, గిరిజన నాయకులు లచ్చిరామ్, శేషాబాయి దిలీప్, మహిళా నాయకురాలు శేకమ్మ, ఎస్గి నాగప్ప, సొంబప్ప, బక్కయ్య స్వామి, కాసయ్య స్వామి, మేత్రి శిరోమణి, హనుమంతు కుమ్మరి, నవాబ్ మియా, తాహెర్, మొషిన్, డి అస్లాం, సిద్దప్ప,చంద్రప్ప, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టించడానికే వరుణ యాగం

### యోగాల పేరుతో ప్రజాధనం వృధా CPM




**09-08-26 నిడమనూరు మండలం, నల్లగొండ జిల్లా, మీడియా టుడే రిపోర్టర్**
యాగాలతో వర్షాలు కురిపించవచ్చని అశాస్త్రీయమైన ఆలోచన విధానాలతో ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రజల సమస్యలను పక్కదారి పట్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి తీరు ఉన్నదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు అన్నారు. ఆదివారం నిడనూరు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ యాగాలతో ప్రజలకష్టాలు తీరితే,సాంకేతికత,టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందేది కాదని,ప్రజల కష్టాలు తీరడానికి అవసరమైన చర్యలపట్ల అవగాహన కలిగి ఉండాలి తప్ప,ఎటువంటి శాస్త్రీయత లేని యాగాల వల్ల ఉపయోగం లేదని వారన్నారు. ప్రజల సెంటిమెంటును అడ్డుపెట్టుకొని ప్రభుత్వం తమ బాధ్యతనుండి తప్పుకొని, ప్రభుత్వాల పట్ల ప్రజలకున్న దురాభిప్రాయాలను,ఆలోచన విధానాన్ని పక్కదారి పట్టించడానికి ఈ సెంటిమెంట్ యాగాలు చేస్తుందని, అధికారికంగా ప్రభుత్వం చేయాల్సిన పని కాదని వారన్నారు. ఒకవైపు నిపుణులు పర్యావరణం కారణంగా వర్షాలు పడటం లేదని చెప్పుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి యాగాల పేరుతోటి ప్రజా ధనాన్ని వృధా చేయాలని చూస్తున్నారని, కృష్ణ బేసిన్లో నికర జలాలను రాబట్టడానికి రైతులకు, తాగునీటికి కావాల్సిన నీటి ని కష్టకాలంలో తేప్పించడానికి చేసిన కృషినే ప్రజలు చూస్తారు తప్ప ఇలాంటి వాటిని ప్రజలు విశ్వసించారని వారు అన్నారు. యాగంతో వర్షాలు కురిస్తే ప్రభుత్వం ఖాతాలలో, ఖజానా లేనప్పుడు యాగాలు చేసి ఖజానా తెప్పించే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవచ్చు కదా, యాగలతో, క్షుద్ర మంత్రాలతో పేరుతో ప్రజలను మూఢనమ్మకాల వైపు మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,రాష్ట్ర ప్రభుత్వానికి నీటి నిలువల కొరకు ముందు చూపు లేదని . పర్యావరణం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కుంచెం శేఖర్, ముత్యాల కేశవులు తదితరులు వారి వెంట ఉన్నారు.

# ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఓ : రమేష్



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 09**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలో రైతులకు ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఈఓ రమేష్ మాట్లాడుతూ రైతులు ఒక ఎకరా వరి పండించే నీటితో మూడు నాలుగు ఎకరాలు ఆరుతడి పంటలు పండించవచ్చునని తెలియజేశారు. వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, ఆముదం పంటలతో పాటు కూరగాయల సాగు కూడా చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న దగ్గర వరికి బదులుగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఒక ఎకరా వరి పంటకు కావాల్సిన నీటితో రెండు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆషాఢ బోనాలు

### ముత్యాలమ్మ, అంకాలమ్మ, మహిషాసురమర్ధిని

### అమ్మవార్లకు బోనాలు సమర్పించిన మహిళలు

**మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో )**
అడవిదేవులపల్లి, ఆగస్టు 9: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఆషాఢ బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముత్యాలమ్మ, అంకాలమ్మ, మహిషాసురమర్ధిని అమ్మవార్లకు మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలతో అమ్మవార్ల ఆలయాలకు చేరుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించారు. భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారి కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ప్రార్థించారు. బోనాల వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా పండుగలో పాల్గొని అమ్మవార్లకు బోనాలు సమర్పించడం ఆనందంగా ఉందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఆషాఢ బోనాల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది.



# మన్నెం రంజిత్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా




**త్రిపురారం ఆగస్టు 9 మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో)**
నాగార్జునసాగర్‌కు చెందిన బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ జన్మదిన వేడుకలను త్రిపురారం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మెరుగు మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి రంజిత్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రంజిత్ యాదవ్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో త్రిపురారం మండల సీనియర్ నాయకులు కర్ర జానకిరామరెడ్డి, మెరుగు బిక్షపతి, కందుకూరి సైదులు, దామరి సంతోష్, కటకం మల్లికార్జున్, మేకల రామకృష్ణ, సిద్దాంతి కృష్ణ, మేదరీ సైదులు, కేతావత్ రమేష్ నాయక్, ఇస్లావత్ లోకేష్, చెదురుపల్లి శ్రీను, ముద్ద నవీన్, కొట్టూరి వెంకటేశ్వర్లు, సమర్థపు క్రాంతి, గండికోట గోపి, వసంత్ నాయక్, కటారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**మీడియా టుడే ఆగస్టు 9 ( నల్లగొండ జిల్లా బ్యూరో)**
వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్యకేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య పిలుపునిచ్చారు. త్రిపురారం మండల కేంద్రంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో సుమారు 24 కోట్ల రేషన్ కార్డులు ఉండగా, అందులో అంత్యోదయ కార్డులు సుమారు 2.25 కోట్లు ఉన్నాయని, మొత్తం 80 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. తెలంగాణలో సుమారు కోటి రేషన్ కార్డులు, 3.25 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బియ్యం మినహా ఇతర నిత్యావసర వస్తువులను అందించడం లేదని విమర్శించారు. రేషన్ ద్వారా 16 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సామ్రాజ్యవాద శక్తులకు లొంగిపోయి అమెరికా నుంచి మొక్కజొన్న, పత్తి, చేపలు తదితర వ్యవసాయ ఉత్పత్తులను జీరో టారిఫ్‌తో దిగుమతి చేసుకోవడానికి అంగీకరించడం దేశ రైతాంగం, కార్మిక వర్గం, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తుందని ఆయన విమర్శించారు. కార్మికులు దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం కార్మికుల హక్కులపై దాడి అని అన్నారు. 2005లో గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకురావడం గ్రామీణ పేదల జీవనోపాధిపై దెబ్బ అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ విద్యుత్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోందని నారీ ఐలయ్య ఆరోపించారు. రైతులకు ఉచిత విద్యుత్ బిల్లుల అమలులోనూ మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, కొత్తగా తీసుకురానున్న బిల్లును రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కొలువులో భక్తజనం

**భక్తిశ్రద్ధలతో బోనాల - డప్పుల మోతలతో ఘనంగా వేడుకలు**



**అమీన్‌పూర్, ఆగస్టు 9 (మీడియా టుడే):** అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని ఓడీఎఫ్ కాలనీలో ఆదివారం బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకుని డప్పుల మోతల మధ్య ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు.కాలనీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తమ మొక్కుల మేరకు కొబ్బరికాయలు, నైవేద్యాలు సమర్పించగా, పలువురు భక్తులు కోడి పుంజులను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.బోనాల వేడుకలతో ఓడీఎఫ్ కాలనీ పండుగ శోభను సంతరించుకుంది. డప్పుల మోతలు, భక్తుల సందడితో కాలనీ అంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

# నల్లబెల్లికి పెద్ద ఎత్తున తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో**



**ములుగు జిల్లా ఏటూరునాగారం ఆగస్టు09(మీడియా టుడే)** వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి లోని పెద్ది సుదర్శన్రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తుండడంతో ములుగు జిల్లాలోని అన్ని మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వందలాది మంది బీఆర్ఎస్ నాయకులు కెసిఆర్ గారిని కలువనున్నారు.ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ను కలిసేందుకు నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారన్నారు. పెద్ది సుదర్శన్రెడ్డికి ఘన నివాళి సమర్పించామన్నారుకార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, చిన్ని కృష్ణ, గడదాసు సునీల్, తాడూరి రఘు, కృష్ణ, చంద్రబాబు, గోపి, అశోక్, రామ్మూర్తి, కోనేరు నగేష్, కర్ర రవీందర్, సర్దార్, పర్వతాల ఎల్లయ్య, వీరన్న. నాగార్జున, ఖాజాపాషా. బాలకృష్ణ. లొటపెటల రాజేష్, బోజారావు, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

# నాదర్‌గుల్‌లో ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరం



**బాలాపూర్ మండలం(మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 09 న్యూస్ :** మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్‌గుల్ గ్రామంలో సాయి వెంకటరమణ మెడికల్ అండ్ క్లినిక్ ఆవరణలో +ూ×చీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ శిబిరాన్ని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, సీనియర్ నాయకులు పేతుల ఆనంద్ రెడ్డి, మల్లేష్ గౌడ్, మారతి నర్సింగ్ రావు, మన్యుప్ రెడ్డి ప్రారంభించారు. గీతాంజలి కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శంకర్ సూరి మరియు వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో 200 మందికి పైగా గ్రామ ప్రజలు పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు, కళ్లద్దాల పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచిత మందులను అందించారు. కాటరాక్ట్ సమస్య ఉన్న రోగులను గుర్తించి, ఉచిత ఆపరేషన్ల కోసం ఎంపిక చేసి రిఫర్ చేశారు.ఈ సందర్భంగా వల్లపు సుభాన్ యాదవ్ మాట్లాడుతూ, "ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో ప్రతి గ్రామంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తాం" అని తెలిపారు.శిబిరం విజయవంతంగా నిర్వహించడంతో గ్రామ ప్రజలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# లాల్ దర్వాజా అమ్మవారికి 'బంగారి బోనం' సమర్పించిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగష్టు 09** పాతబస్తీలోని ప్రసిద్ధ లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహాంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో 'బంగారి బోనం' నెత్తిన ఎత్తుకుని ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి బోనాల పండుగ నిలువెత్తు నిదర్శనమని అన్నారు. అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పాడిపంటలు సమృద్ధిగా పండి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు : ఏలే చంద్రశేఖర్**



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 09** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అరగర్ధిరంగా జండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఏలే చంద్రశేఖర్ రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగరవేయాలని ప్రతి పౌరుడు దేశం గర్వంచే విధంగా అర్జున్ స్థిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసి దేశ ఐక్యమత్యం చాటాలని పిలుపునిచ్చారు. "అజాధి కా అమృత్ మహోత్సవం" సందర్భంగా ప్రారంభమైన కార్యక్రమం దేశవ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందని ఈ సందర్భంగా మాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ తెలిపారు. ఈ 2026 వ సంవత్సరంలో కూడా ఆగస్టు 02 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేసే కార్యక్రమంలో భాగస్వాములై దేశ ఐక్యతను చాటాలని యువతను విద్యార్థులను స్వచ్ఛంద సేవా సంస్థలను ప్రజలను కోరారు. జాతీయ జెండా ఎగురవేసే కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ప్రతి పౌరుడు సమాజంలో ఇంటిపై ఎగురవేసి జాతీయ పతాకం యొక్క ఔన్నత్యాన్ని గౌరవాన్ని కాపాడుతూ భారతదేశ జాతీయ జెండా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "హర్ ఘర్ తిరంగా" జాతీయ జెండా కార్యక్రమంలో విద్యార్థులు యువకులు స్వచ్ఛంద సేవా సంస్థలు తదితరులు పాల్గొని "హార్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేనే చంద్రశేఖర్ ప్రజలను కోరారు.

# 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి సభ

**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 1 కోటి 5 లక్షల రేషన్ కార్డుల మంజూరు :జగ్గారెడ్డి.**



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 09.** ఈ నెల 15వ తేదీన సంగారెడ్డి పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభ నేపథ్యంలో ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

సంగారెడ్డి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 1 కోటి 5 లక్షల రేషన్ కార్డుల మంజూరు నిర్వహించనున్న సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై దీూాలు, పార్టీ నాయకులతో విస్తృతంగా చర్చించనున్నారు. సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలు, మున్సిపల్ పరిధుల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, బూత్ స్థాయిలో బాధ్యతలు అప్పగించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో.. మంత్రుల పర్యవేక్షణలోసీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే సభను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహా, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యవేక్షణలో విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది.సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి బూత్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను సభకు తరలించేలా సమన్వయంతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు సూచించనున్నారు.బూత్ స్థాయిలో పార్టీకి మరింత బలంరాబోయే రాజకీయ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయిలో పార్టీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. ప్రతి బూత్‌లో దీూాల పాత్ర, ఓటర్లతో నిరంతర సంబంధాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై నాయకత్వం దిశానిర్దేశం చేయనుంది.282 మంది దీూాలు ఒకేసారి సమావేశం కావడం ద్వారా నియోజకవర్గంలోని అన్ని బూత్‌ల పరిస్థితిపై సమగ్రంగా చర్చించే అవకాశం ఏర్పడనుంది. ప్రతి బూత్‌కు సంబంధించిన సమస్యలు, పార్టీ కార్యక్రమాల అమలు, కార్యకర్తల సమన్వయం తదితర అంశాలను నాయకత్వం తెలుసుకోనుంది.సమన్వయంతో సభను విజయవంతం చేయాలిసీఎం సభను విజయవంతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి నాయకుడు, ప్రజాప్రతినిధి, కార్యకర్త సమష్టిగా పనిచేయాలని నిర్మలా జగ్గారెడ్డి కోరారు. 10న జరిగే దీూాల సమావేశానికి ప్రతి ఒక్కరూ సమయానికి హాజరై తమ బాధ్యతలను తెలుసుకోవాలని సూచించారు.ప్రతి బూత్ నుంచి దీూా తప్పనిసరిగా హాజరు కావాలని, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**282 మంది BLAలతో జగ్గారెడ్డి, నిర్మలా సమావేశం**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 9.** సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు, ఈ నెల 15న సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా నియోజకవర్గానికి చెందిన 282 మంది బూత్ లెవల్ ఏజెంట్ల (దీూా)తో జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి సమావేశం నిర్వహించనున్నారు.ఈ నెల 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు మల్కాపూర్‌లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి బూత్‌కు సంబంధించిన దీూా తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని ఆమె స్పష్టం చేశారు.ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలి,సంగారెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఏటీఎంసీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, బ్లాక్ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని నిర్మలా జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు.పార్టీ శ్రేణులంతా 10వ తేదీన సాయంత్రం 4 గంటలలోపు మల్కాపూర్‌లోని వెంకటేశ్వర గార్డెన్స్‌కు చేరుకోవాలని సూచించారు. ప్రతి బూత్‌కు సంబంధించిన దీూాలు తమ బాధ్యతను గుర్తించి సమావేశానికి హాజరై, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు.బూత్ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడంతో పాటు, రానున్న కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని నిర్మల జగ్గారెడ్డి తెలిపారు.

# ఆత్మీయ జర్నలిస్టుకు KLR కన్నీటి వీడ్కోలు

**తీగల పారాయణ రెడ్డి మృతి సమాజానికి తీరని లోటు: లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి**



**Balapur(మీడియాటుడే న్యూస్ ) ఆగష్టు 09 :** చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తీగల పారాయణ రెడ్డి మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి (ఖూ=) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆలూరు గ్రామంలో పారాయణ రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించిన ఖూ= పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా ఖూ= మాట్లాడుతూ.. "తీగల పారాయణ రెడ్డి నా ప్రాణ మిత్రుడు, ఆత్మీయుడు. సమాజానికి దిక్సూచిగా నిలిచిన సీనియర్ జర్నలిస్టు. నాతో పాటు ఎందరో వ్యక్తులను సమాజానికి పరిచయం చేసిన చిరకాల స్నేహితుడు. ఆయన మరణం కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా తీరని లోటు" అని ఆవేదన వ్యక్తం చేశారు."పారాయణ రెడ్డి కుటుంబానికి నా జీవితాంతం అండగా ఉంటాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని ఖూ= పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం కల్పించారు.

# వంగా సాంబశివరెడ్డి మృతి

**- మాజీ ఎంపీ నామ సంతాపం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం నగర వాస్తవ్యులు, నిర్మల్ హృదయ్ స్కూల్ అధినేత వంగా సాంబశివారెడ్డి ఆదివారం ఉదయం మరణించిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాంబశివారెడ్డి కుమారుడు వంగా సుధాకర్ రెడ్డితో నామ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని నామ సూచించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 09 న్యూస్ :** జిల్లెలగూడ మీర్‌పేట్ ప్రశాంతి హిల్స్‌లో బోనాల పండుగ సందర్భంగా బాలాపూర్ చౌరస్తా లెనిన్ నగర్ కట్టపై కొలువైన అమ్మవారిని పలువురు కాంగ్రెస్ నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, తెలంగాణ అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్, బడంగ్‌పేట్ మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, టీపీసీసీ సభ్యులు, మీర్‌పేట్ అధ్యక్షులు చల్ల బాల్‌రెడ్డి, జిల్లెలగూడ అధ్యక్షులు సిద్ధల శ్రీశైలం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.వీరితో పాటు సిద్ధల దశరథ్, వెంకటేష్ గౌడ్, సంతోష్, వెంకటేష్, కాల కుమార్, మీర్‌పేట్ సోషల్ మీడియా బావోజు సిద్ధేశ్వరచారి, కుతాడి సుధాకర్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, కుతాడి సురేష్, కాంటెస్ట్ కార్పొరేటర్ గుని శ్యామ్, అరపుల నరేష్, జిల్లా వెంకటేష్, బానవత్ శివ, వినోద్, రాము, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి దర్శనానికి స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, ఆగస్టు 9:** పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999--2000 ూూజ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దాదాపు 26 ఏళ్ల అనంతరం పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి, తమ పాఠశాల రోజులను, అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుని, ఒకరినొకరు సన్మానించుకున్నారు. పాఠశాలలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. పూర్వ విద్యార్థులంతా కలిసి తమ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు.ఈ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా "1999--2000 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పిట్లంలో ఉచిత ఆర్థోపెడిక్ సేవలు

## డాక్టర్ సాయి చంద్రకు ఘన సన్మానం



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, ఆగస్టు 9:**
పిట్లం లక్ష్మీ ఫిజియోథెరపీ హాస్పిటల్‌లో పిట్లం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉచిత ఆర్థోపెడిక్ వైద్య సేవలు అందిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శ్రీ సాయి చంద్ర మల్లాడి ప్రతి రెండు నెలలకు ఒకసారి పిట్లం విచ్చేసి స్థానిక ప్రజలకు ఉచితంగా ఆర్థోపెడిక్ సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం పిట్లం వచ్చిన డాక్టర్ సాయి చంద్ర మల్లాడిని స్థానిక బజరంగ్‌దళ్ సభ్యులు కలిసి ఆయన సేవలను గుర్తించి శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సభ్యులు డాక్టర్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, పిట్లం ప్రాంత ప్రజలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా తమ ప్రాంత ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ సభ్యులు మంచి రంజిత్, ఉడుగుల రాము, కృష్ణ ప్రసాద్, రాజు, ఉడుగుల శ్రీకాంత్, గంగ ధర్మవీర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ అబ్దుల్ ఆరిఫ్ సేవలు అభినందనీయం

### -మిలాద్ అవార్డ్ సెర్మనీ ముఖ్యుల ప్రశంసలు.

### - హైదరాబాద్ మర్కజ్ ఏ మిలాద్ జులూస్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ అవార్డుల సంబురాలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



మహమ్మద్ అబ్దుల్ ఆరిఫ్ సేవలు అభినందనీయం అని మిలాద్ అవార్డ్ సెర్మనీ ముఖ్యులు ప్రశంసల ఝల్లు కురిపించారు... శనివారం హైదరాబాద్ నగరంలోని నాంపల్లి ప్రాంతాలో గల సిటీ కన్వెన్షన్ సెంటర్లో మర్కజ్ ఏ మిలాద్ జులూస్ కమిటీ ఆధ్వర్యంలో మిలాద్ అవార్డుల సంబురాల అంబరానంటాయి... ఈ సందర్భంగా కమిటీ పెద్దలు మహమ్మద్ అబ్దుల్ ఆరిఫ్ కు అవార్డును బహూకరించారు. ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ భూముల, కొలతలు, రెవిన్యూ అంశాలు, భూమి విలువలు వాటి క్రయ, విక్రయాల అంశాలు, రిజిస్ట్రేషన్ విభాగాలలో గల అవక తవకలను ముందుగానే పసిగట్టి నిరక్షరాసులైన వారి అభివృద్ధికోసం గత 15 ఏళ్లుగా ఉచితంగా విశేష సేవలు అందిస్తున్న మహమ్మద్ ఆరిఫ్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. మహ్మద్ అబ్దుల్ ఆరిఫ్‌మిరాజ్ వన్ డెవలపర్ సంస్థలో మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తూనే..ప్రజల నివాస ఆమోద యోగ్యమైన భూముల క్రయ,విక్రయాలు అనుకూల మైన సరసమైన ధరలలో భూముల స్తిగతుల వివరాలు, సివిల్ కేసుల అభ్యంతరాలు లేకుండా.. ఒకవేళ పొరపాటున బాధితులు రెవెన్యూ సివిల్ కేసుల్లో ఇరుకునపడి ఉన్న వారిని కూడా తమ మేధస్సు ప్రావీణ్యతతో బాధితులను విముక్తి చేసిన మహమ్మద్ అబ్దుల్ ఆరీఫ్ అందిస్తున్న సేవలు మాటల్లో చెప్పలేనిమని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకున్న ఈ సమాజంలో గూగుల్ ఇతర అంశాలు అందుబాటులో ఉన్నప్పటికీ కొన్ని న్యాయపరమైన చిక్కులు కొన్నిచోట్ల వివాద సహిత అంశాలలో గల రెవిన్యూ చిక్కులకు చెక్ పెట్టే సామర్థ్యం ఉన్న మహమ్మద్ ఆరిఫ్ సేవలు అభినందనీయం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మిలాద్ జులూస్ కమిటీ పెద్దలు నిర్వాహకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కి ఘన స్వాగతం పలికేందుకు కొడకండ్ల మండలంతరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

**జనగామ జిల్లాకొడకండ్ల**
**మీడియా టుడే ఆగస్టు 09:**



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రదాత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నల్లబెల్లికి వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు కొడకండ్ల మండలం నుంచి సిందే రామోజీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం**
**మీడియా టుడే ఆగస్టు 09:**



పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ యువజన కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ఈ సదర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ ఒక నాయకునిగా ఎదగాలంటే తొలి మెట్టు యూత్ కాంగ్రెస్ అని, యూత్ కాంగ్రెస్ నుండి ఎంతో మంది ముఖ్యమంత్రులు అయ్యారని అన్నారు. అలాగే నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ ఒక పార్టీకి అత్యధికంగా యువత ఉన్న అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ అని, పేపర్ లీక్ చేస్తూ దేశ యువత జీవితాలను నాశనం చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు వచ్చాయని, అలాగే ఎన్నికల కమిషన్ ను అడ్డం పెట్టుకొని అధికారంలో ఉన్న బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కేవలం యువజన కాంగ్రెస్ మాత్రమే అని తెలిపారు. కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్ మాట్లాడుతూ యువత కాంగ్రెస్ కి వెన్నుముక లాంటిదని, రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అన్ని విధాలుగా పోరాటాలు చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్ యాదవ్, పెద్దవంగర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్, డైరెక్టర్ నాగరాజు, సీనియర్ నాయకులు భిక్షపతి, అందే యాకయ్య, పసునూరి మధు, వెన్నం శ్రీనివాస్, మనోహర్, భూక్య శ్రీను, గఫూర్, అందే మల్లేష్, సుధీర్ నాయక్, శ్రీకాంత్, సుమన్, దామోదర్, ప్రేమ్ కుమార్, సురేష్, రాజేష్, అజయ్, సోషియల్ మీడియా కో కోఆర్డినేటర్ ఉమేష్ మరియు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**మీడియా టుడే, ఆగస్టు09/ఆలేరు ఆర్సీ:**



తెలంగాణ మీడియా & పబ్లిసిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం రోజు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని అభినందించి, భవిష్యత్ కార్యాచరణపై పలు విలువైన సూచనలు చేశారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ప్రజామాధ్యమాల ద్వారా బలమైన వారధిగా నిలుస్తూ సంస్థ పురోగతికి కృషిచేస్తానని తెలియజేయడం జరిగింది.

# వెల్మజాల గ్రామ నివాసి సింగారం రమేష్ కు ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి



**ఆలేరు ఆర్సీ,ఆగస్టు09/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన పుట్టుకతో వికలాంగుడైన సింగారం రమేష్ కి ఉండటానికి ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న సింగారం రమేష్ కు బీర్ల ఫౌండేషన్ ద్వారా ఇంటి నిర్మాణం కొరకు ముగ్గు పోయించి నీకు ఇల్లు నిర్మిస్తానని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి హామీ ఇచ్చారు.

# వంగపల్లిలో ఎక్స్‌ప్రెస్ బస్ స్టాప్‌ను ఏర్పాటు చేయాలి

**వంగపల్లి గ్రామ సర్పంచ్ వర్గు రవళి రాణా ప్రతాప్**

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి**

**సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే సమస్య పరిష్కారానికి హామీ**

**మీడియా టుడే,ఆగస్ట 09/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోకి ఎక్స్‌ప్రెస్ బస్సులను పునరుద్ధరించడంతో పాటు నూతన ఎక్స్‌ప్రెస్ బస్ స్టాప్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శనివారం వినతిపత్రం సమర్పించారు. గ్రామ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో ఎదురవుతున్న రవాణా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ వినతిపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే ఆర్టీసీ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వంగపల్లి గ్రామ ప్రజల రవాణా ఇబ్బందులను త్వరలోనే పరిష్కరిస్తామని, ఎక్స్‌ప్రెస్ బస్ స్టాప్ ఏర్పాటుకు సానుకూల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి గ్రామ సర్పంచ్ వర్గు రవళి రాణా ప్రతాప్, వార్డు సభ్యులు కళ్ళే వినోద్ కుమార్, గడ్డం విజయలక్ష్మి ప్రకాష్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదు

### -వైద్యం పేరుతో ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు

### -గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 9:**



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ వైద్యం పేరుతో ప్రజల వద్ద డబ్బులు కాజేస్తూ ప్రజలను జలగల్లా పట్టిపీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారులు నిఘా పెట్టాలని అలాంటి ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం డివైఎఫ్ఐ వలిగొండ మండల మహాసభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ వైద్యాన్ని మెరుగుపరచకపోవడం వల్ల అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందని పాలకుల ప్రభుత్వాలు మారుతున్న వైద్యం మాత్రం మారడం లేదని జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల ప్రైవేటు ఆసుపత్రులు పుట్టుకొచ్చి ప్రజల రక్తాన్ని వైద్యం పేరుతో పీల్చుతున్నారని కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఆసుపత్రుల నిర్వహణ జరుపుతున్నారని ఇలాంటి ఆసుపత్రులకు అనుమతి ఇవ్వడంలో జిల్లా అధికారుల జోక్యం పెరుగుతుందని జిల్లా అధికారులు నిఘా పెట్టకపోవడం మూలంగా వైద్యం వ్యాపారంగా మారిపోయి ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరోవైపు ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న డాక్టర్లను గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వైద్యరంగ సమస్యలపై అనేకమార్లు జిల్లా వైద్యాధికారులకు మొరపెట్టుకున్నా కనీసం స్పందన లేదని వారు అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యం లేక గాంధీ ఉస్మానియా లాంటి పెద్ద ఆసుపత్రులకు వెళ్ళవలసిన దుస్థితి ప్రమాదం మరింత తీవ్రతను బట్టి మధ్యలోనే ప్రాణాలు పోతున్న పరిస్థితి దాపురించిందని దీనిపై జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీ మంత్రులు కనీసం దృష్టి పెట్టడం లేదని వారు విమర్శించారు వెంటనే జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంపై వైద్యాధికారులు దృష్టి పెట్టి ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి కవిదే సురేష్ జిల్లా కమిటీ సభ్యులు ఆకుల రాజు మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి పెద్ద పోయిన భీమరాజు ఆనగంటి గణేష్ గర్దాసు మనోహర్ వీరమల్ల శ్రీకాంత్ పల్లం శ్రీకాంత్ రాపోతు నవీన్ దండు వేణు రాపోలు నవీన్ కల్లెం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న అందెల శ్రీరాములు

**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 09**



ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని నాదర్గుల్, బడంగ్‌పేట్, ప్రశాంతి హిల్స్, ఆర్కేపురం డివిజన్లలోని పలు అమ్మవారి ఆలయాలను మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణలోని ప్రతి కుటుంబంపై జగజ్జనని అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బడంగ్‌పేట్ గ్రామంలో టీం మహాకాళ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా తొట్టెల ఊరేగింపులో భాగంగా తొట్టెలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక బీజేపీ నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోనాల సందర్భంగా ప్రముఖ నేతలకు ఘన స్వాగతం

**ఎన్టీఆర్ నగర్ డివిజన్‌లో**

**శ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ**

**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 09**



మహేశ్వరం నియోజకవర్గం ఎన్టీఆర్ నగర్ డివిజన్‌లో బోనాల పండుగ సందర్భంగా శ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి చేయడుకు విచ్చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ఇఖీ×జఇ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి, టీపీసీసీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డిలను ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ నేతలకు శాలువాలు కప్పి సత్కరించారు. బోనాల పండుగను పురస్కరించుకుని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# కీల మైసమ్మకు ప్రత్యేక పూజలు బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి పోచారం

**శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, KLR & డబర్**

**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 09**



ఆర్కేపురం/ఎన్టీఆర్ నగర్/సరూర్‌నగర్: బోనాల ఉత్సవాల సందర్భంగా ఆర్కేపురం, ఎన్టీఆర్ నగర్, సరూర్‌నగర్ డివిజన్ల ఆరాధ్య దైవం కీల మైసమ్మ తల్లికి తెలంగాణ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (ఖూ=), ఐడీ= తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించనున్నట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు, ప్రజలు, రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చల్లని తల్లి కీల మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఖూ= ప్రత్యేకంగా ప్రార్థించారు.

# మోడీ పోస్టర్ బస్టాండ్‌లో అతికించిన కాంగ్రెస్ నాయకులు

### -కాంగ్రెస్ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

### -బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 9 :**



ఆర్మూర్ పట్టణ బీజేవైఎం ఆధ్వర్యంలో ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ గౌడ్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. భారతీయ జనతా యువమోర్చా పట్టణ అధ్యక్షులు ఎం. ఉదయ్ గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని పోస్టర్లు బస్టాండ్ మరియు పబ్లిక్ ప్లేసుల్లో అసభ్య పదజాలం ఉన్న నరేంద్ర మోడీ విద్యార్థులను చంపారని మోడీ ని గన్ సే ఆటో పోస్టర్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు అతికించడని నిరసిస్తూ ఈ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కి 30 నెలలు అవుతుంది ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి న ప్రభుత్వం ఏర్పడి 30 నెలలైనా విద్యాశాఖ మంత్రిని నియమించలేని రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ పోస్టర్ అతికించండి తెలంగాణలో 420 హామీలు నెరవేర్చనందుకు భారతీయ జనతా యువమోర్చా ఆర్మూర్ పట్టణ శాఖ కాంగ్రెస్ వాళ్లకి హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు ప్రశాంత్ ప్రధాన కార్యదర్శులు పి. భరత్ జి. మధు ఉపాధ్యక్షులు వై. వంశీ ఏ. మనీష్ సుజన్ కార్యదర్శి శ్రీకాంత్, ధనంజయ్ బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# విదేశీ నిధుల దుర్వినియోగానికి ఇక చెక్

## దేశ భద్రతకు ఎఫ్సీఆర్ఏ కవచం పారదర్శకతకు పెద్దపీట వేసే సవరణలకు ప్రజల విస్తృత మద్దతు: కడియం రామచంద్రయ్య




**ఆలేరు ఆర్సీ, ఆగస్టు 09/మీడియా టుడే:** విదేశాల నుంచి వచ్చే నిధుల వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు దేశ భద్రతకు మరింత భరోసా కల్పించేలా ఎఫ్సీఆర్ఏ సవరణలు ఉన్నాయని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు. విదేశీ నిధుల ముసుగులో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయడం కాలానుగుణ అవసరమని స్పష్టం చేశారు.మోత్కూరు మండల పార్టీ ఆధ్వర్యంలో పాలడుగు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ"విదేశాల నుంచి వచ్చే ప్రతి రూపాయి ఎక్కడి నుంచి వస్తోంది? ఎవరి చేతుల్లోకి వెళ్తోంది? ఏ ప్రయోజనం కోసం ఖర్చవుతోంది? దేశ ప్రయోజనాలకు ఉపయోగపడుతోందా?" అనే అంశాలపై స్పష్టత ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో నిధుల పారదర్శకతకు వ్యతిరేకంగా నిలిచే వారికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.దేశ భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు అని పేర్కొన్న ఆయన దేశ ప్రయోజనాల కంటే ఏ సంస్థ ప్రయోజనం పెద్దది కాదన్నారు. దేశాన్ని బలహీనపరిచే అనుమానాస్పద నిధుల ప్రవాహానికి అడ్డుకట్ట వేసి, జవాబుదారీతనంతో కూడిన వ్యవస్థను బలోపేతం చేయడమే సవరణల ప్రధాన ఉద్దేశమని తెలిపారు."విదేశీ నిధుల పేరుతో దేశ ప్రయోజనాలను దెబ్బతీసే శక్తులకు ఇక అవకాశం ఉండకూడదు. పారదర్శకతను ప్రశ్నించేవారు ప్రజల ముందు తమ వైఖరిని స్పష్టం చేయాలి" అని కడియం రామచంద్రయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలకు ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, నాయకులు సింగిరెడ్డి పురుషోత్తంరెడ్డి, పనకబండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, బూత్ అధ్యక్షులు నాని ఉపేందర్, ముక్కామల గణేష్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్.. జల ఉద్యమం పేరుతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఇక మానుకోండి

## తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలుసు

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు 09/మీడియా టుడే:** నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ఉద్యమకారులను రెచ్చగొట్టి, వారి భావోద్వేగాలతో రాజకీయాలు చేసింది మీ కుటుంబమే. ఇప్పుడు అదే సెంటిమెంట్‌ను మరోసారి రెచ్చగొట్టి మీ గత తప్పులను కప్పిపుచ్చుకోవాలని చూస్తే తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై జరిగిన గోదావరి బోర్డు సమావేశానికి వెళ్లి తెలంగాణ ప్రయోజనాల కోసం గట్టిగా వాదించాల్సిన సమయంలో, మీ వైఖరి ఏమిటో ప్రజలకు గుర్తుంది. ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డి గారిపై, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సంబంధాలంటూ ఆరోపణలు చేయడం కేవలం రాజకీయ అబద్ధాల ప్రచారమే. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదు. కృష్ణా జలాల విషయంలో 299 టిఎంసీలకు అంగీకరించినది ఎవరు? తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసే నిర్ణయాలపై ఇప్పుడు మొసలి కన్నీళ్లు ఎందుకు బనకచర్ల--పోలవరం అంశంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రితో చర్చలు జరిపి స్పష్టమైన అభ్యంతరాలు వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలే కీలకం. అందుకే కేటీఆర్ జలాలపేరుతో జనం



మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలు మానుకోండి.పాత సెంటిమెంట్ రాజకీయాలను పక్కన పెట్టండి.మీ పాలనలో జరిగిన నిర్ణయాలకు సమాధానం చెప్పండి. తెలంగాణ ప్రయోజ ాలపై చిత్తశుద్ధితో మాట్లాడటం నేర్చుకోండి. తెలంగాణ ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారు. సెంటిమెంట్ రాజకీయాలకు కాలం చెల్లింది అంటున్న భువనగిరి ఎంపీ టీపిసిసి మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

# యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

## ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఆఫీసు వద్ద యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేసి ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం రోజు యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది మరియు ప్రభుత్వ ఆసుపత్రి నందు పేషెంట్లకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ కిరణ్ ,జిల్లా జనరల్ సెక్రెటరీ ఉట్కూరు సురేష్, ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్, ఉపాధ్యక్షులు అందే అఖిల్,ఆలేరు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సాగర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ ఎజాజ్, జైనీరుద్దీన్, ఆలేరు వైస్ చైర్మన్ , అంగిడి ఆంజనేయులు, కౌన్సిలర్, మల్లెల శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, పిక్క శ్రీను, మండల జనరల్ సెక్రెటరీ, కంతి మహేందర్, పిక్క వంశీ, కొరుటూరీ సతీష్, అబ్బసాని బాలరాజు, నల్ల మధు, చెరుకూరి పరమేష్, పసుపుల శివశంకర్, సుదీర్, కర్ణాకర్, కాసులో భాస్కర్, గడ్డమీద సాయినాథ్, మహేష్,అన్ని గ్రామాల, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సొంటేం హరీష్, సంపతీ రాము,తాళ్ళ క్రాంతి, చౌడబోయిన రాజు,వెంకటి మణికంఠ,చెక్కిళ్ళ ప్రశాంత్, ముద్దేపాక వరప్రసాద్, మాలోతు వెంకట్ నాయక్, దేగల శ్రీకాంత్ ,బండి కుమార్, గంటికోట సంతోష్,బండి సాయికుమార్, సుదగాని నవీన్,పెరపు శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టించడానికే వరుణ యాగం

## యాగాల పేరుతో ప్రజాధనం వృథా

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు

**మోతే ఆగస్టు 9 మీడియా టుడే-: ప్రతినిధి** యాగాలతో వర్షాలు కురిపించవచ్చనే అశాస్త్రీయ ఆలోచనా విధానంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పక్కదారి పట్టించడానికే ముఖ్యమంత్రి వరుణ యాగం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు విమర్శించారు. ఆదివారం మోతే మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యాగాలు చేస్తేనే వర్షాలు కురుస్తాయని, ప్రజల కష్టాలు తీరుతాయని అనుకుంటే నేడు శాస్త్రసాంకేతిక రంగాలు, టెక్నాలజీ ఇంతగా అభివృద్ధి చెందేవి కావని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాస్త్రీయ దృక్పథంతో పరిష్కారాలు చూపాల్సిన ప్రభుత్వం, ప్రజల సెంటిమెంట్లను అడ్డుపెట్టుకుని తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం సరైంది కాదన్నారు.వర్షాలు కురవడానికి వాతావరణ మార్పులు, రుతుపవనాలు, పర్యావరణ పరిస్థితులు, అడవుల సంరక్షణ, గాలిలో తేమ వంటి అనేక శాస్త్రీయ కారణాలు ఉంటాయని, నిపుణులు కూడా పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్లే వర్షపాతంపై ప్రభావం పడుతోందని హెచ్చరిస్తున్నారని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టడం, అడవులను కాపాడటం, చెరువులు, కుంటలు, వాగులు, నీటి వనరులను పరిరక్షించడం, వర్షపు నీటిని నిల్వ చేసేందుకు శాశ్వత ప్రణాళికలు రూపొందించడం వంటి చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం యాగాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేయడాన్ని ప్రజలు ప్రశ్నిస్తారని అన్నారు.ప్రజలకు వర్షాలు అవసరమేనని, కానీ వర్షాలు రావడం ప్రభుత్వ చేతిలో లేకపోయినా, వర్షాలు వచ్చినప్పుడు ఆ నీటిని ఒడిసిపట్టి భవిష్యత్తు అవసరాలకు నిల్వ చేసుకోవడం మాత్రం ప్రభుత్వ బాధ్యత అని సైదులు పేర్కొన్నారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించేందుకు చెరువులు, కుంటలు, జలాశయాలను అభివృద్ధి చేయాలని, భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని, వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి నీటి నిర్వహణపై శాస్త్రీయ ప్రణాళికలు రూపొందించాలని డిమాండ్ చేశారు. కృష్ణా బేసిన్‌లో రాష్ట్రానికి రావాల్సిన నికర జలాలను సాధించడానికి, కష్టకాలంలో రైతులకు, ప్రజలకు అవసరమైన నీటిని అందించడానికి ప్రభుత్వం చేసే కృషినే ప్రజలు గుర్తిస్తారని, యాగాలు చేసి వర్షాలు కురిపిస్తామనే ప్రచారాన్ని ప్రజలు ఎంతవరకు విశ్వసిస్తారో ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు.యాగాలతో వర్షాలు కురుస్తాయని ప్రభుత్వం నిజంగా నమ్మితే, ఖజానాలో నిధులు లేనప్పుడు యాగాలు చేసి ఖజానాను నింపుకోవచ్చా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రజల ఆర్థిక ఇబ్బందులను తొలగించడానికి కూడా యాగాలే పరిష్కారమా అని నిలదీశారు. యాగాలు, క్షుద్ర మంత్రాలు, మూఢనమ్మకాల పేరుతో ప్రజలను అశాస్త్రీయ ఆలోచనల వైపు మళ్లించడం కాకుండా, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఒకవైపు రైతులు వర్షాభావంతో పంటలు దెబ్బతిని ఆందోళన చెందుతుంటే, మరోవైపు సాగునీరు, తాగునీరు, ఉపాధి, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, ఈ సమస్యలకు



పరిష్కారాలు చూపకుండా యాగాల పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వానికి నీటి నిల్వల విషయంలో సరైన ముందుచూపు అవసరమని, పర్యావరణం దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలని, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేలా చెక్‌డ్యామ్‌లు, చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరులను అభివృద్ధి చేయాలని సైదులు కోరారు. ప్రజల విశ్వాసాలను గౌరవించడం వేరు, కానీ ప్రభుత్వ పాలనను అశాస్త్రీయ ఆలోచనలపై నడపడం వేరని అన్నారు. ప్రజాధనాన్ని ఆర్భాట కార్యక్రమాలకు వృథా చేయకుండా రైతాంగం, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి వినియోగించాలని డిమాండ్ చేశారు.

# కొయ్యలగూడెం వరసిద్ధి వినాయక ఆలయ నూతన కమిటీ ఎన్నిక

## -నూతన అధ్యక్షులుగా రవ్వ సంతోష్ కుమార్

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 9:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామ శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం, కొయ్యలగూడెం గ్రామంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి సర్పంచ్ కరీంకొండ స్వప్న అశోక్,ఉప సర్పంచ్ జెల్ల పవన్, రామాలయం చైర్మన్ మాచర్ల సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన ఆలయ కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు నూతన కమిటీని



ఏర్పాటు చేశారు. ఆలయ నూతన అధ్యక్షులుగా రవ్వ సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధంగా నూతన డైరెక్టర్లుగా ఏలే మురళి,సూరకంటి మోహన్ రెడ్డి, కొయ్యడి స్వామి గౌడ్,అల్మాస్‌పేట గౌతమ్,రాసాల నర్సింహా,దికొండ ఉదయ్ కిరణ్లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సర్వసభ్య సమావేశంలో పలువురు అభినందనలు తెలిపారు.ఆలయ ప్రతిష్ఠను మరింత పెంపొందిస్తూ భక్తుల సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.గ్రామ ప్రజలు భక్తులు అందరూ సహకరించి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు కోరారు.

# యువతే కాంగ్రెస్‌కు బలం

## - ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ, భారీ ర్యాలీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్సం మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం) మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ నాయకులు కోరే మహేష్, ఎనుగు అరుణ్ కుమార్ రెడ్డి, వరికుప్పల మనోజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస శాకంభరీ దేవి అలంకరణలో అడెల్లి పోచమ్మ తల్లి

## - భక్తులను మురిపించిన శ్రీనివాస శర్మ అలంకరణ



**మీడియా టుడే ఆగస్టు 09 సారంగాపూర్ :** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రం అడెల్లి పోచమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారు శాకంభరీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ అర్చకులు మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి టమాటా, వంకాయ, బెండకాయ, సొరకాయ, నిమ్మకాయలు, క్యారెట్ మరియు వివిధ రకాల ఆకుకూరలతో రంగురంగుల మాలలుగా తీర్చిదిద్దారు. ?ఆషాఢ మాసంలో అమ్మవారిని ఈ రూపంలో దర్శించుకుంటే సకల పాపాలు తొలగి, సమస్త శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారి దివ్య మంగళ రూపాల్ని దర్శించుకుని తరించిపోయారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# మీ సేవా సెంటర్లు ఏర్పాటుకు నిర్వహించిన వ్రాత పరీక్ష

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి పర్యవేక్షణలో



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి డిగ్రీ కళాశాలలో నూతన మీసేవ సెంటర్ల ఏర్పాటుకు వ్రాత పరీక్ష నిర్వహించారు.జిల్లాలోని అడ్డగూడూరు, ఆత్మకూరు, మోత్కూరు, చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లో 8 మీసేవ సెంటర్ల మంజూరుకు ఈ పరీక్ష జరిపారు. మొత్తం 209 మంది దరఖాస్తుదారులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 166 మంది అభ్యర్థులు హాజరయ్యారు.?జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి పర్యవేక్షణలో ఈ పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా సజావుగా సాగింది. అభ్యర్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా చేపట్టారు.

# నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ మైసమ్మ దేవాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 9:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని రైతు బజార్లో నూతనంగా నిర్మించిన దేవాలయాలను ప్రారంభించి ఎల్లమ్మ మైసమ్మ, అమ్మవారులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, మార్కెట్ డైరెక్టర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల,పట్టణ నాయకులు,మండల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వర్ గౌడ్ కుటుంబానికి ఎస్ఎస్ సి చిన్ననాటి స్నేహితుల చేయూత

రూ.60, వేల ఆర్థిక సాయం



**భూపాలపల్లి/ గణపురంఆగస్టు 09** గణపురం మండల కేంద్రానికి చెందిన పల్లె పరమేశ్వర్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా 1994-95 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. చిన్ననాటి స్నేహితులంతా కలిసి ఆదివారం పరమేశ్వర్ కుటుంబానికి రూ. 60 వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబసభ్యులకుఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమేశ్వర్ గౌడ్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## మీర్పేట్, బడంగ్‌పేట్‌లలో వైభవంగా బోనాల ఉత్సవాలు

### అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 09 న్యూస్**

మీర్పేట్, బడంగ్‌పేట్ పరిధిలో బోనాల ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రజలు బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో తీగల కృష్ణారెడ్డితో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## బోనాల జాతర మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

### శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి/ మీడియా టుడే ఆగస్టు 9**

భూపాలపల్లి మున్సిపాలిటీ లోని పైలట్ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన భూపాలపల్లి జిల్లా డాన్స్ అసోసియేషన్ బోనాల జాతర కార్యక్రమానికి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ బోనాల జాతర తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డాన్స్ అసోసియేషన్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు కళలు, క్రీడలు సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభను పెంపొందిం చుకోవాలని సూచించారు. ఆధునికత వైపు అడుగులు వేస్తూనే మన సంస్కృతి, సంప్రదాయాలు ఎన్నటికీ మర్చిపోవద్దని పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో కళాత్మక ప్రతిభను వెలికితీసేందుకు ప్రతి పాఠశాలలో డాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, డాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## సబిత ఇంద్రారెడ్డి గారికి బోనాల పండుగ శుభాకాంక్షలు

### తెలిపిన అర్కాల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 09 న్యూస్**

: తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరాధ్య పండుగైన బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని అర్కాల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు

**ముఖ్యఅతిథిగా శివ నరసింహ శాస్త్రి.. అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన భక్తులు**

**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకల నిర్వహణ**



**ఉప్పల్, ఆగస్టు 9(మీడియా టుడే ప్రతినిధి):**

నాచారం ఇంద్రానగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన శివ నరసింహ శాస్త్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు జి. చంద్రశేఖర్, కె. అశోక్, జి. విజయలక్ష్మి, కె. సత్యనారాయణ, అధ్యక్షులు బి. చంద్ర మౌళి, ప్రధాన కార్యదర్శి పి. రమేష్ కుమార్, కోశాధికారి బి. బాలయ్య, ఉపాధ్యక్షులు జి. రాజి రెడ్డి, కె. అశోక్, ఆర్. శ్రీశైలం, పి. సురేందర్ స్వామి, ఆర్. శ్రీధర్, కె. నిఖిల్ సాయి పాల్గొన్నారు.సంయుక్త కార్యదర్శులు ఎం. ఉమామహేశ్వర చారి, జి. శేఖర్ గుప్తా, టి. రాకేష్, ఎ. అంజయ్య, కె. విజయ్ కుమార్, వి. సాయి కుమార్, పి. ఇంద్రసేన రెడ్డి, కె. యాదగిరి, నిర్వాహకులు డి. కాళిదాస్, ఎ. శ్యామ్ కుమార్, ఈ. శ్రీను నాయక్, జి. బాలసిద్ధులు, పి. రవి కుమార్, పి. రాములు, కె. రవి తదితరులు పాల్గొన్నారు.అలాగే సభ్యులు పి. ప్రభాకర్, ఆర్. బాలమల్లు, కె. వెంకటేష్, కె. సత్యనారాయణ యాదవ్, కె. శ్రీనివాస్, డి. రాంప్రసాద్, ఆర్. కృష్ణ, జి. శ్రీనివాస్, జె. ప్రభాకర్, ఎం. రవి, ఎ. సుధాకర్, జి. శ్రీనివాస్ (జన), జి. శివ, జి. రమేష్, కె. రవి చారి, వి. గోపాల్, చి. మహేష్, ఎ. ఉప్పలయ్య తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 09: రామన్నపేట,ప్రతినిధి**

కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి.రమణ,బెల్లంకొండ వెంకటేశ్వర్లుఅన్నారు.పెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు ఇస్తామని అవి కూడా నెల రోజుల లోపే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పారు.కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని.వారు అన్నారు.వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 20 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినప్పటికీ ఇవ్వలేదని అన్నారు.50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కొత్తగా ఎవరి దరఖాస్తులు స్వీకరించడం లేదని అన్నారు.మేము కొత్తగా కోరికలు ఏమి కోరడం లేదని మీరిచ్చిన వాగ్దానాలే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ఇస్తుందన్నారు.రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 30 వేల మంది ఉండగా కేవలం 30 వేల మందికే ఇచ్చారని అన్నారు.వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. నందనములోని నీరా ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25 కోట్లు, సంక్షేమాని కి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్రనిర్వహిస్తున్నా మన్నారు. ఆగస్టు 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాత్ర బృందం రాగిరి కృష్ణయ్య ,వి. వెంకట నరసయ్య,గౌని ఎంకన్న, చౌగానీసీతారాములు,గౌని సాంబయ్య, పామనుగుళ్ళ అచ్చాలు,మొక్క నాగేశ్వరరావు ,బుర్ర సుధాకర్,తాళ్లపల్లి నర్సయ్య,పాలకూరి జగన్, సురుగు రాజేష్ గౌడ్, హనుమాండ్ల కాడి నవీన్, జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, బాలగోని జయరాములు ,గాజుల ఆంజనేయులు, బావండ్ల పెల్లి బాలరాజు,ఎర్ర రవీందర్,కునూరు మల్లేష్, మునుకుంట్ల లెనిన్,బైరు రమేష్,తూర్పునూరు శ్రీను, పబు గంగాధర్,వెంకన్న, పల్లె సత్యం,ఆకిటి శీను, పబ్బు శేఖర్,కనకయ్య, గంగాధర్,అంజయ్య పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల ఫోటో -వీడియో గ్రాఫర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక

**జగిత్యాల/గొల్లపల్లి మీడియా టుడే- ఆగస్టు 9**

గొల్లపల్లి మండల ఫోటో , వీడియో అండ్ మిక్సింగ్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా సజ్జనపు జనార్ధన్ ఎన్నికయ్యారు . ఆదివారం స్థానిక మున్నూరు కాపు సంఘం భవనంలో లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఫోటో అండ్ వీడియో మిక్సింగ్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి .ఈ ఎన్నికలు జగిత్యాల జిల్లా ఫోటో వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడ్డన్న శ్రీనివాస్ ,స్టేట్ జాయింట్ సెక్రెటరీ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా సజ్జనపు జనార్దన్ , ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి సంతోష్ గౌడ్ గెలుపొందారు . ఉపాధ్యక్షులుగా మనోజ్ కుమార్ గౌడ్ ,క్యాషియర్ నీలం శ్రీనివాస్ ,సహాయ కార్యదర్శిగా మహమ్మద్ ఖాజామియా, ముఖ్య సలహాదారునిగా బోడిగే గంగాధర్ ,గౌరవ అధ్యక్షులుగా తూర్పాటి రవి లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా నూతన పదాధికారులను సంఘ సభ్యులు ఘనంగా అభినందిస్తూ వారి నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. వృత్తి పరమైన సమస్యల పరిష్కారం, సభ్యుల సంక్షేమం, ఐక్యత, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సమిష్టిగా ముందుకు సాగాలని నిర్ణయించారు.ఎన్నికల అధికారులు బోడిగే గంగాధర్ ,నీలం శ్రీనివాస్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సజ్జనపు జనార్ధన్ మాట్లాడుతూ ...తమ గెలుపుకు సహకరించిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సభ్యులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు .యూనియన్ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ ఫోటోగ్రాఫర్లకు అన్ని విధాలుగా మేలు చేసే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు .మండలంలోని ఫోటో--వీడియో గ్రాఫర్లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘాన్ని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సభ్యుల వృత్తి అభివృద్ధి, సంక్షేమం, పరస్పర సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడంతో పాటు



వృత్తికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎన్నికైన పదాధికారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం మరింత అభివృద్ధి చెందుతూ సభ్యులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు .

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**ముఖ్య అతిథిలుగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**

**-యువజన పార్టీ ఆవిర్భావ దినోత్సవమును పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.**

**-మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి**

**-యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం లో కార్యకర్తలకు ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పిలుపు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

యువత శక్తిని జాతీయ నిర్మాణానికి వినియోగించడంతో పాటు, నిరుద్యోగం, విద్య, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, యువత హక్కులపై అవగాహన కల్పించడం, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు నిర్వహించడమే యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అన్నారు.యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై యువజన కాంగ్రెస్జెండానుఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దేశద్రోహం కాదని, ప్రశ్నించడం, నిరసించడం, న్యాయం కోరడం యువత ప్రజాస్వామ్య హక్కులని అన్నారు. దేశంలోని యువత గొంతుకను లని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయ త్నిస్తోందని విమర్శించారు. హింస, బెదిరింపులు, అణచివేత ద్వారా యువత హక్కులను కాలరాయడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై తగిన దృష్టి పెట్టడం లేదని సాయికుమార్ విమర్శించారు. నిరుద్యోగం నిర్మూలన, విద్యా రంగం అభివృద్ధి, సామాజిక న్యాయం, యువత హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.“బీజేపీ ముసుగులో ఉన్న ఆర్ ఎస్ ఎస్ భావజాలానికి ఈ దేశ యువత భయపడదు. యువత నిరంతరం ప్రశ్నిస్తుంది. యువతను భయపెట్టలేరు, అణచలేరు, ఆపలేరు” అని అన్నారు. యువత సమస్యలపై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయ సమీపంలో దాదాపు 300 మంది ప్రజలకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు బాలాజీ నాయక్ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్త సీతారాములు, శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా జనరల్ సెక్రెటరీ లు కిల్లర్ అనిల్, గంగరాజు, బచ్చలకూర నాగరాజు,గాదెల ఝాన్సీ, బామ్మిడి శ్రీనివాస్, రంగా జనార్దన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు షాహెల జావిద్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ అంజన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం బాలగంగాధర్,బానోత్ కోటేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ లు బెల్లంకొండ శరత్, కుక్కల మహేష్, అన్వేష్ గౌడ్, నెల్లూరి ఉపేందర్, బాలరాజ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయి తేజ మరియు నియోజకవర్గ ఉపాధ్యక్షులు అంబటి ఈశ్వర్, జంగం రాజేష్, నితీష్ కుమార్, కైసర్, ఆకాష్ నాయుడు, సాయి తేజ ఖమ్మం టౌన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, టౌన్ ఉపాధ్యక్షులు సైదన్ రావు,సంపత్ నాయుడు మండల అధ్యక్షులు రామకృష్ణ, నిమ్మల నాగేశ్వరావు, సతీష్, ముత్తారావు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు బోడిపూడి రాజా,పంది రాజు,దేవరకొండ రాజీవ్ గాంధీ, సాయి కుమార్, తోట నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏండ్ల కల నెరవేరిన వేల

**నవాబుపేట్ నుండి పొట్లపల్లి రహదారి కోసం రెండు కోట్ల ముప్పై లక్షలు మంజూరు చేసిన మంత్రి పొన్నం**

**గ్రామాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం సర్పంచ్ గుగ్గిళ్ళ రజిత రాజు**

**మంత్రికి ధన్యవాదాలు తెలిపిన గ్రామాధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పాలక వర్గం**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే ,**

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు కాబట్టి గాంధీ గారు దేశం అభివృద్ధి గ్రామాల అభివృద్ధి పైననే ఆధారపడి ఉంది అని అన్నారు . అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం లో కి వచ్చిన తర్వాత గ్రామాలను పల్లెలను శెర వేగంగా అభివృద్ధి చేస్తుంది అందులో భాగంగానే ఎన్నో ఏండ్లుగా రహదారికి నోచుకోక రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకోసం , నవాబుపేట్ నుండి పొట్లపల్లి గ్రామానికి రహదారి నిర్మాణం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ రెండు కోట్ల ముప్పై లక్షల రూపాయలు మంజూరు చేయడం పట్ల గ్రామ సర్పంచ్ శ్రీమతి గుళ్ళ రజిత రాజు, గ్రామధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి మరియు పాలక వర్గం , ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. పొట్ల పల్లి గ్రామానికి వెళ్ళాలంటే నల్లేరు మీద నడకల ఉండేది అని వర్షం కురిస్తే దారంతా బురదమయం అయ్యేదని మంత్రి గారి చొరవతో రహదారి నిర్మాణం జరగబోవటం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, రాత్రిళ్ళు వ్యవసాయ బావులదగ్గరికి వెళ్లాలంటే బురదగుంటల నుండి వెళ్లాల్సి వస్తుంది అని ఇక పైన తమకు ఆ కష్టాలు దూరం అవుతున్నాయని అన్నారు. బాటసారులకు రైతులకు రహదారి నిర్మాణం జరిగితే కష్టాలు దూరం అవుతాయని సర్పంచ్ అన్నారు , పొట్లపల్లి నుండి హుస్నాబాద్ కి కూడా దూరం తగ్గనున్నట్లు వారు వెల్లడించారు .గ్రామాధ్యక్షుడు ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని ఎన్నికల సమయం లో మంత్రి గారికి ఈ రోడ్డు గూర్చి విన్నవించడం జరిగింది అని . ఇప్పుడు మాత్య గారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరిగింది అని , అందుకుగాను గ్రామ ప్రజల తరుపున గ్రామ రైతుల తరపున మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు .అలాగే గ్రామంలో 90 శాతం సి సి రోడ్లు కూడా పూర్తి అయ్యాయని ,ప్రతి వీధికి వీధి దీపాలు కూడా వేలుగుతున్నాయని, గ్రామం అవతల ఉన్న వాగులోని త్రాగునీటి భావినీ నీటిన పైప్ లైన్ నిర్మించి గ్రామంలో నీటి సమస్య లేకుండా ఇంటింటికి నల్లా నీరు అందించడం కోసం సర్పంచ్ కృషి చేశారని, కచ్చితంగా నవాబుపేట్ గ్రామాన్ని మంత్రి గారి సహకారం తో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని ఆయన అన్నారు.కాగా గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ సహాయ సహకారాలు తగు సలహాలు సూచనలు అందించాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమం లో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అందే సురేష్ , వార్డు మెంబర్ రాణప్రతప్ నాయకులు కూతురు రవీందర్ రెడ్డి. ,ఠాగూర్ దిలీప్, మ్యాకల రాజేందర్ , గుళ్ళ రాజు పాల్గొన్నారు

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

### శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు




**భూపాలపల్లి /టౌన్ మీడియా టుడే ఆగస్టు 09**

దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా భూపాలపల్లి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడుతున్న సంస్థ యూత్ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువతకు సమాన అవకాశాల కోసం యూత్ కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. యువత ఐక్యతతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి యువ కాంగ్రెస్ కార్యకర్తకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ ఛైర్మెన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, పట్టణ కమిటీ, యూత్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న TPCC ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 09 న్యూస్**



ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలోని గ్రేటర్ హైదరాబాద్ పరిధి ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లోని పలు అమ్మవారి ఆలయాలను ఘాజజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణలోని ప్రతి కుటుంబంపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు గుమ్మల రవీందర్ రెడ్డి, మట్ట సత్యనారాయణ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, సార్ల రవి, దేరింగుల వంశీ, లక్ష్మాచారి, గడివేముల కృష్ణ, టిట్ల కృష్ణ, లోకేష్ మణి, చీమల్, చెర్రీ, వరుణ్, వివేక్, శివ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

## పెళ్లి పేరుతో ప్రేమాయణం

**మరో యువతితో నిశ్చితార్థం!**

**పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరక సంబంధం పెట్టుకున్నాడని యువతి ఫిర్యాదు**

**వివాహానికి నిరాకరించడంతో ఉప్పల్ పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు**




ఉప్పల్, ఆగస్టు 09 (మీడియా టుడే ప్రతినిధి) పెళ్లి చేసుకుంటానని నమ్మించి ప్రేమాయణం కొనసాగించడంతో పాటు శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఆరోపిస్తూ ఓ యువతి ఉప్పల్ పోలీసులను ఆశ్రయిం చింది. అనంతరం మరో యువతితో నిశ్చితార్థానికి సిద్ధమయ్యాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన 26 ఏళ్ల యువతికి పెద్దపల్లి జిల్లా నీరుకళ్లకు చెందిన అశోక్ (31)తో 2017లో ఘట్‌కేసర్‌లోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో పరిచయం ఏర్పడింది. 2021 నుంచి ప్రేమించుకున్నట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఈ క్రమంలో ఇద్దరూ పలుచోట్ల కలుసుకోవడంతో పాటు ఉప్పల్‌లోని అద్దె గదులు, ఓయో గదుల్లో ఉన్నారని, ఆ సమయంలో అశోక్ తనతో శారీరకంగా సన్నిహితంగా ఉన్నాడని తెలిపింది. 2025లో వీరి ప్రేమ వ్యవహారం ఇరు కుటుంబాలకు తెలియగా, కులాంతర వివాహానికి అశోక్ కుటుంబ సభ్యులు అంగీకరించలేదని బాధితురాలు పేర్కొంది. ఈ ఏడాది జూన్ 21న అశోక్‌కు మరో యువతితో నిశ్చితార్థం నిర్ణయించినట్లు తెలిపింది. తనను వివాహం చేసుకునేందుకు అశోక్ నిరాకరించడంతో ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కీర్తిశేషులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డికి ఘన నివాళులు అర్పించిన అందెల శ్రీరాములు

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 09 న్యూస్ :**



బడంగ్‌పేట్ బీజేపీ అధ్యక్షులు, కీర్తిశేషులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి గారి జన్మదినం సందర్భంగా బడంగ్‌పేట్ డివిజన్ బీజేపీ కార్యాలయంలో బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు హాజరై రామకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. రామకృష్ణారెడ్డి గారు భౌతికంగా మనకు దూరమైనప్పటికీ, పార్టీ కోసం ఆయన చేసిన సేవలు, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం చిరస్మరణీయమని అన్నారు. ఆయన జ్ఞాపకాలు ఎల్లప్పుడూ తమ హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ పదాధికారులు, బీజేపీ సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొని రామకృష్ణారెడ్డికి నివాళులు అర్పించారు.

# మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

**-యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం లో కార్యకర్తలకు**

**ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పిలుపు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

యువత శక్తిని జాతీయ నిర్మాణానికి వినియోగించడంతో పాటు, నిరుద్యోగం, విద్య, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, యువత హక్కులపై అవగాహన కల్పించడం, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు నిర్వహించడమే యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అన్నారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దేశద్రోహం కాదని, ప్రశ్నించడం, నిరసించడం, న్యాయం కోరడం యువత ప్రజాస్వామ్య హక్కులని అన్నారు. దేశంలోని యువత గొంతుకను అణచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. హింస, బెదిరింపులు, అణచివేత ద్వారా యువత హక్కులను కాలరాయడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై తగిన దృష్టి పెట్టడం లేదని సాయికుమార్ విమర్శించారు. నిరుద్యోగం నిర్మూలన, విద్యా రంగం అభివృద్ధి, సామాజిక న్యాయం, యువత హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. "బీజేపీ ముసుగులో ఉన్న ఆర్ ఎస్ ఎస్ భావజాలానికి ఈ దేశ యువత భయపడదు. యువత నిరంతరం ప్రశ్నిస్తుంది. యువతను భయపెట్టలేరు, అణచలేరు, ఆపలేరు" అని అన్నారు. యువత సమస్యలపై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయ సమీపంలో దాదాపు 300 మంది ప్రజలకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు బాలాజీ నాయక్ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్త సీతారాములు, శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా జనరల్ సెక్రెటరీ లు



కిల్లర్ అనిల్, గంగరాజు, బచ్చలకూర నాగరాజు,గాదెల ఝాన్సీ, బామ్మిడి శ్రీనివాస్, రంగా జనార్ధన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు షాహెల జావిద్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ అంజన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం బాలగంగాధర్,బానోత్ కోటేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ లు బెల్లంకొండ శరత్, కుక్కల మహేష్, అన్వేష్ గౌడ్, నెల్లూరి ఉపేందర్, బాలరాజ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయి తేజ మరియు నియోజకవర్గ ఉపాధ్యక్షులు అంబటి ఈశ్వర్, జంగం రాజేష్, నితీష్ కుమార్, కైసర్, ఆకాష్ నాయుడు, సాయి తేజ ఖమ్మం టౌన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, టౌన్ ఉపాధ్యక్షులు సైదన్ రావు,సంపత్ నాయుడు మండల అధ్యక్షులు రామకృష్ణ, నిమ్మల నాగేశ్వరావు, సతీష్, ముత్తారావు, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు బోడిపూడి రాజా,పంది రాజు,దేవరకొండ రాజీవ్ గాంధీ, సాయి కుమార్, తోట నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యమా

**గదిలో బంధించి కొట్టారంటూ విద్యార్థుల ఆరోపణలు -పోలీసుల తీరుకు నిరసనగా విద్యార్థుల ధర్నా..**

**ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్ -ఇద్దరు కానిస్టేబుళ్లపై గతంలోనూ ఆరోపణలు ఉన్నాయంటున్న స్థానికులు**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 9.**

జిన్నారం: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాల యంలో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ అనంతరం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థుల మధ్య గొడవపై పోలీసులు జోక్యం చేసుకున్న అనంతరం తమపై తీవ్రంగా దాడి చేశారని పలువురు విద్యార్థులు ఆరోపిస్తూ ధర్నాకు దిగారు. విద్యార్థుల వాదన ప్రకారం.. పోలీసులు తమను గదిలో బంధించి, నేరస్థులను కొట్టిన విధంగా తీవ్రంగా కొట్టారని ఆరోపించారు. పోలీసుల చర్యలతో పలువురు విద్యార్థులు భయాందోళనకు గురయ్యారని పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

**ఇద్దరు కానిస్టేబుళ్లపై గతంలోనూ ఆరోపణలు ?**

తాజా ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు కానిస్టేబుళ్ల వ్యవహారశైలిపై గతంలోనూ పోలీస్ డ్రైవ్‌ల సందర్భంగా ఆరోపణలు వచ్చాయని విద్యార్థుల తరఫున కొందరు పేర్కొంటున్నారు. అయితే ఆ ఆరోపణలకు సంబంధించిన వాస్తవాలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. అదేవిధంగా అక్రమ వసూళ్లకు కొందరు పోలీసులు అధికారులు అండగా ఉంటున్నారంటూ కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఎస్ఐ హనుమంత్ పాత్రపై కూడా ఆరోపణలు చేస్తున్నప్పటికీ, వాటికి సంబంధించి అధికారికంగా ఎలాంటి నిర్ధారణ కాలేదు. ఈ ఆరోపణలన్నింటిపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

**సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించాలని డిమాండ్**

గురుకులంలో జరిగిన ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించాలని, విద్యార్థులకు అయిన గాయాలను వైద్య పరీక్షల ద్వారా నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులపై నిజంగా పోలీసుల దాడి జరిగిందా? లేక ఘర్షణను అదుపు చేసే క్రమంలో ఏదైనా ఘటన చోటుచేసుకుందా? అనే విషయాలు సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది. విద్యార్థులు మైనర్లు కావడంతో వారి భద్రత, హక్కులను దృష్టిలో ఉంచుకుని అధికారులు వ్యవహరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, విద్యార్థుల ఆరోపణలపై స్వతంత్రంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# నల్లపోచమ్మ అమ్మవారి బోనాల్లో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే**

**నారాయణఖేడ్:** మానూర్ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బోరంచ గ్రామంలో కొలువుదీరిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆషాఢ మాస బోనాల వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాల మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు ఆనందంగా ఉండాలని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. బోనాల సందర్భంగా బోరంచ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, సర్పంచ్ బీరప్ప కురుమ, ఆలయ చైర్మన్ మల్లప్ప, ఆలయాధికారి శివరుద్రప్ప, అఖిలేష్‌రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,



కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమోషన్ పొందిన ఎస్సైకి టీచర్స్ సన్మానం




**గజ్వేల్ ఆగష్టు 09(మీడియా టూ డే )**

గజ్వేల్ నియోజకవర్గం లోని కొడకండ్ల టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల సబ్ ఇన్స్పెక్టర్ ప్రమోషన్ పొందిన కొడకండ్ల వాస్తవ్యులు ,సిద్దిపేట్ వన్ టౌన్ ఎస్ ఐ గా పనిచేస్తున్న పంపర నరసింహులు ని కొడకండ్ల టీచర్స్ అసోసియేషన్ ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నరసింహులు 1990లో కానిస్టేబుల్ గా నియమితులై, 2012లో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది, 2017లో ఏఎస్ఐ గా ప్రమోషన్ పొంది ఇప్పుడు ఎస్సైగా ప్రమోషన్ పొందడం సంతోషంగా ఉందని, నర్సింలు ఉద్యోగం పొందినప్పటినుండి ఆదర్శంగా ఉండి గ్రామంలో యువకులను చైతన్య పరుస్తూ అంచెలంచలుగా ఎదిగి ఉద్యోగంలో ప్రమోషన్ పొందడం ఊరికే గర్వకారణం అని వారన్నారు . ఎస్సై పంపర నరసింహులు మాట్లాడుతూ తనను సన్మానించిన కొడకండ్ల టీచర్స్ అసోసియేషన్ ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్య మాత్రమే జీవితాల్ని మార్చగలదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దూలమ్ నర్సింలు కోశాధికారి గజ్వేల్ వెంకట్ కిరణ్, కమిటీ సభ్యులు డి. శ్రీశైలం,డి వెంకటయ్య, సిహెచ్ రామచంద్రం, డి. హనుమాన్ దాస్ ,పి రాము, ఏ స్వామి ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శీతలా పండుగ వేడుకలు



**యాచారం, ఆగస్టు9(మీడియా టుడే):** మండలంలోని మంతన్‌గౌరల్లి గ్రామంలో బంజారా సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా శీతలా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొర్ర అరవింద్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. పూర్వీకుల కాలం నుంచి వస్తున్న బంజారా ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రత్యేక పూజలు, సంప్రదాయ వేషధారణలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో శీతలా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మంతన్‌గౌరల్లి గ్రామంలో పండుగ సందడి నెలకొంది. బంజారా సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు చాటిచెప్పేలా శీతలా పండుగ వేడుకలు నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా సెక్రటరీ సభావట్ మధుకర్ నాయక్, గ్రామ ఉపసర్పంచ్ యాట శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు అబ్బనగోని సోమయ్య యాదవ్ ,గ్రామస్థులు తదితరులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.

## మండల బిఆరెస్ నాయకులు లగ్గాని లక్ష్మినారాయణ పరామర్శించిన మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు బోడుప్పల్ శ్రీకార ఆసుపత్రిలో గుండెపోటు కారణంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బిఆరెస్ మండల నాయకులు లగ్గాని లక్ష్మి నారాయణని బిఆరెస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని, వారికి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపటం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల నాయకులు లగ్గాని రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంఏ రన్‌లో గజ్వేల్ రన్నర్స్ సత్తా

**గజ్వేల్ ఆగష్టు 09(మీడియా టూ డే )**




ఎస్ఎంఏ-2026 అవగాహన హాఫ్ మారథాన్‌లో గజ్వేల్ రన్నర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ రన్‌లో గజ్వేల్ నుండి 20 మంది రన్నర్లు పాల్గొని ఎస్ఎంఏ బాధితులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ రన్నర్స్ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనం కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గజ్వేల్‌లో మొదట ఒకరిద్దరితో ప్రారంభమైన రన్నింగ్‌లో ఇప్పుడు 50 మందికి పైగా నిత్యం పాల్గొంటున్నారని తెలిపారు.ఈ ఎస్ఎంఏ రన్ లో వైద్యులు డాక్టర్ నాగమునెయ్య, గజ్వేల్ రన్నర్స్ జంగం రమేష్ గౌడ్, కాస జనార్దన్, కుర్రె మధుసూదన్ రెడ్డి, దుంబాల లింగారెడ్డి, ఏఈ సత్యం, దేవుని కిరణ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, తాళ్ల నరేష్ గౌడ్, వెంకటేశ్వర్ గౌడ్, కరుణాకర్, ఆప్కారి ప్రమీద్ గౌడ్, తలకొక్కుల రాజు, కాసర్ల కనకయ్య, అజయ్, అలిమెల ప్రభాకర్, కె. బాలు, అరిగే జయపాల్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండాల మండల నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన వీరబోయిన సైదులుకి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వీరబోయిన సైదులుని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆకుల ఆంజనేయులు గౌడ్, బెజగం బాలమల్లు,తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




**మిర్యాలగూడ, ఆగస్టు 9 (మీడియా టుడే):**

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ నందు మిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర అత్యంత కీలకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవా రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ప్రజా సమస్యలపై పోరాడుతూ, యువత, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు షేక్ హాజరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ, నూకల వేణుగోపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ లు మోయిజ్, కోడిరెక్క ఇంద్ర కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలి

### -ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

**గజ్వేల్ ఆగష్టు 09మీడియా టూ డే**




సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని,నూతన సిసి రోడ్లు,మురికి కాలువలు సంక్షన్ చేయాలని,ఆదివారం సిద్ధిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్ ఆధ్వర్యంలో ఎంపీ రఘునందన్ రావుకు వినతి పత్రం అందజేసిన పాములపర్తి బిజెపి నాయకులు.పాములపర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో వృద్ధులు,గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలు అత్యవసర వైద్య సేవలు పొందడానికి దూర ప్రాంతాలకు వెళుతున్నారని,రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాతూరు, ఇప్పలగూడెం, పాములపర్తికి కలిపి ఒక పీహెచ్ సీ ఏర్పాటు చేయాలని ఎంపీ రఘునందన్ రావును కోరారు.ఈ కార్యక్రమంలో విహెచ్ పి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి తాడం గణేష్,బిజెపి సీనియర్ నాయకులు మేకచేవుల బాలకిషన్,కొత్వాల్ రాజు,చిగురుపల్లి ప్రవీణ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాచారం గ్రామంలో

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**మత దురహంకారం కుల వివక్షత సాంఘిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం నూతన నిర్మాణం**

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ టైగర్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి నల్ల చంద్ర స్వామి మాదిగ**



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ కో- ఇంచార్జ్ లు సుంచు ప్రేమ్ మాదిగ, బీబీనగరం లక్ష్మణ్ మాదిగల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా ఇంచార్జి టైగర్ బిర్రు మహేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్ల చంద్ర స్వామి మాదిగలు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమాజంలో ప్రతి పేద కుటుంబానికి ఉపయోగపడే విధంగా ఎన్నో పోరాటాలు చేసి సమాజంలో అన్ని వర్గాల పేద ప్రజలకు ఫలాలు అందించారు. జాతి సమగ్ర అభివృద్ధికై అలాగే అన్ని వర్గాలలో పేదల అభివృద్ధికై కూడా ఎమ్మార్పీఎస్ శక్తి వంచన లేకుండా పాటుపడడం ఎమ్మార్పీఎస్ లక్ష్యం అన్నారు. పూలే అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ వారసత్వాన్ని ముందుకు తీసుకు వెళ్లడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి,ఎంఎస్ఎఫ్ కాచారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాబోవు రోజుల్లో సామాజిక ఆర్థిక అసమానతపై మరో పోరాటానికి మాదిగలు సిద్ధంగా ఉండాలని రేపు సమాజానికి మాదిగ జాతి సామాజిక ఉద్యమానికి దిక్సూచిగా ఉండేలా ఉద్యమం నిర్మాణం జరగాలని అన్నారు. కాచారం గ్రామంలో ఎంఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బీబీనగరం బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా సుంచు నవీన్ మాదిగ,అధికార ప్రతినిధులుగా సుంచు రాజు మాదిగ , బీబీనగరం సురేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా సుంచు కరుణాకర్ మాదిగ,ఒగ్గు భానుప్రసాద్ మాదిగ, ప్రచార కార్యదర్శులుగా నమిలే మధు మాదిగ, గ్యార పరశురాములు మాదిగ,ఒగ్గు ప్రభాకర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ గ్రామ శాఖ అధ్యక్షులుగా సుంచు విజయ్ మాదిగ, అధికార ప్రతినిధి నమిలే సంజయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా సుంచు భరత్ మాదిగ, సహాయ కార్యదర్శిగా సుంచు వంశీ మాదిగ , సోషల్ మీడియా అధ్యక్షులుగా ఒగ్గు భాను చందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా సుంచు దివాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి వంగపల్లి భాను మాదిగ లు,ముఖ్య సలహాదారులుగా సుంచు దేవన్న మాదిగ, ఒగ్గు మల్లన్న మాదిగ,బీబీనగరం రాజన్న మాదిగ, సుంచు మల్లన్న మాదిగ, గ్యార మాతయ్య మాదిగలు ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో మాదిగ పెద్దలు నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 9: రామన్నపేట,ప్రతినిధి**

ఆదివారం రోజు రామన్నపేట మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ధర్నా నిర్వహించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ రైతులకు ఇవ్వాల్సిన త్రీఫేస్ కరెంటు 24 గంటలు కాకుండా 10 గంటలు ఇస్తూ రైతులను చాలా ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది. అదేవిధంగా లో వోల్టేజి సమస్యలతో స్టార్టర్లు మోటర్లు కాలిపోవడం జరుగుతుంది. దీనితో రైతులు తీవ్ర నష్టం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల బాధలను అర్థం చేసుకొని నాణ్యమైన విద్యుత్తును అందించి రైతులకు సరిపడా త్రీఫేస్ కరెంటు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు,పోషబోయిన మల్లేశం,సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్,గర్దాస్ విక్రమ్,మాజీ ఎంపీటీసీలు సర్పంచులు రేఖ యాదయ్య,పున్న వెంకటేశం,ఎండి అమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్,పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి,కోనూరు ముత్తయ్య, కోళ్ల కిషన్,ఆవుల నరేందర్, చిన్నపాక శ్రీనివాస్,బొడ్డు అల్లయ్య,చొప్పరి నరసింహ,తాళ్ల క్రాంతి కుమార్,బండ శ్రీనివాస్ రెడ్డి,మామిళ్ల అశోక్, గంగుల రాఘవరెడ్డి,నక్క నరేందర్,బుర్ర శ్రీశైలం,ఎండి అజాజ్ ఖాన్,ఆవుల శ్రీధర్, బొడ్డుపల్లి రాజు,గర్దాస్ కరుణాకర్,వంగాల యాదయ్య,జెల్ల శ్రీను, కందగట్ల శ్రీను,మామిళ్ళ కుమార్,మామిడి పద్మా రెడ్డి,మేడి కృష్ణ,కోనూరు ఆంజనేయులు,అంతటి మల్లేశం,కల్లూరి నరేష్,సురేష్,గోవు రమేష్, గణేష్,కొమ్మ గోని రమేష్, గర్దా శ్రీకాంత్,సంగిశెట్టి శివాజీ,ఎండి ఆరిఫ్,బిక్షం ఐలయ్య,పాపయ్య, అంజయ్య,యాదయ్య, ముత్తయ్య తదితరులు పాల్గన్నారు.

## "జల్.. జంగల్.. జమీన్" స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల పరిరక్షణ

**కొమరం భీమ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం**

**ఆదివాసీ ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం : మంత్రి సీతక్క**



**అశ్వారావుపేట, ఆగస్టు 9: వినోద్ మీడియా టుడే**

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంత్రి దానసరి అనసూయ (సీతక్క), ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. "జల్, జంగల్, జమీన్" నినాదంతో కొమరం భీమ్ సాగించిన పోరాట స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంతో పాటు భూమి, అడవి, విద్య, ఉపాధి, గృహాలు వంటి ప్రాథమిక హక్కులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అశ్వాం ావుపేట నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు రూ.1,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు వెల్లడించారు.ఆదివాసీ యువత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి పిలుపు నిచ్చారు. అదే సమయంలో తమ భాష, సంస్కృతి, సంప్రదా యాలు, పండుగలు, గోత్రాలు, జీవన విధానాన్ని మరచిపో కుండా భావితరాలకు అందించాలని సూచించారు.ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. ఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం, విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. కొమరం భీమ్ పేరుతో ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయనున్న అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలని లక్ష్యం ఉందన్నారు, జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ కొమరం భీమ్,రాంజీ గోండు సమ్మక్క సారలమ్మ,వంటి ఆదివాసి వీరుల పోరాట చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు ఆదివాసీల సంక్షేమం సంస్కృతి పరిరక్షణతో పాటు విద్య వైద్యం మౌలిక వసతులు ఉపాధి రంగాలలో అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు ఆదివాసి జేఏసీ నాయకులు వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు కొండారెడ్డి నాయక పోడు తదితర గిరిజన వర్గాల ప్రతినిధులు ఆదివాసి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం




**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు మండల కేంద్రంలో 66వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.పార్టీ కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ప్రజా సమస్యలపై పోరాడుతూ యువతను భాగస్వామ్యం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడంలోనూ యూత్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుం టుందని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందడి అనంతరెడ్డి, బీర్ల ఫౌండేషన్ ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ , ప్రధాన కార్యదర్శి జన్నాయి కోడె నగేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాష బోయిన పాపయ్య, కోసున కిష్టయ్య,పరకాల అంజయ్య,శ్రీరాముల ఋషి, కానుకుంట్ల యాదగిరి,బొంత అంజయ్య, బోడ శీను,మండల ఉపాధ్యక్షుడు భాష బోయిన నవీన్ యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి పలుసం మహేష్, ఎన్ ఎస్ వి జిల్లా కార్యదర్శి తొండల అనిల్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు గుండెగాని కిరణ్, ఎన్ఎస్యూఐ టౌన్ అధ్యక్షుడు లోడి మహేష్, వార్డు సభ్యులు బూడిద శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెట్టా రవి,ఎలిమినేటి మురళీకృష్ణ,తండ గోపీనాథ్, ఎలిమినేటి స్వామి,దిగోజు రమేష్ చారి,తవిటి రాజు, సూరారం శ్రీకాంత్,యస మురళి రెడ్డి,విద్యాసాగర్, కోరే మహేష్,ఎలిమినేటి స్వామి, పాశం మణికంత,బద్దుల వెంకన్న,గడ్డం హరీష్, బద్దుల లక్ష్మణ్, ఏనుగు అరుణ్, మల్లం సాయి,వరికుప్పల బన్నీ హరీష్ ప్రతినిధులు, వివిధ విభాగాల యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జరిగే జైల్ బరోకార్యక్రమాని విజయవంతం చెయ్యండి



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 09: రామన్నపేట,ప్రతినిధి**
సిఐటియు రామన్నపేట మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోరిగె సోములు మాట్లాడుతూ నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా 26వేల వేతనం ప్రభుత్వం అమలుపరచాలి. గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి.నూతనంగా తీసుకొచ్చిన మోటార్వే వెహికల్ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి రాము,జిల్లా కమిటీ సభ్యులు అప్పం సురేందర్, వంగాల మారయ్య,బుడ్డ ప్రసాద్, జంపాల మహేష్,నూనె అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని లో ముత్యంరాజు గురుస్వామి కి సన్మానం

**సూర్యాపేట మీడియా టుడే,**
**స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 09.**



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో జరిగిన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణా రాష్ట్ర కార్యవర్గ సమావేశం, జిల్లా కమిటీ ఎన్నికల సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యాపేట పట్టణానికి చెందిన డాక్టర్. రంగు ముత్యం రాజు గురుస్వామి ని కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టీ వి పుల్లం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర లలో ధర్మ ప్రచార సభ ద్వారా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అయ్యప్ప తత్త్వం భక్తుల చేరువకు తీసుకు వెళ్ళాలని కోరారు. హిందూ దర్మం పరిరక్షనకు ప్రతి ఒక్క అయ్యప్ప భక్తుడు కృషి చేయాలన్నారు. నారాయణ తోడ్ లో నిర్వహిస్తున్న ఏ బి ఏ పి అన్నదానం భవన నిర్మాణానికి, అన్నదానం నకు భక్తులు సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా తనను సన్మాంచిన పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులకు ముత్యం రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుడు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్కరణ దినోత్సవం



**హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్ 09**
తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా, ఈరోజు వరంగల్ జిల్లా నర్సంపేట, నల్లబెల్లిలోని వారి నివాసానికి వెళ్లి, మహబూబాబాద్ మాజీ ఎంపీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి మాలోత్ కవిత, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీమతి రజిని సాయిచంద్ కలిసి పాల్గొని, చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, నివాళుల ర్పించిన. హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అనంతరం సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ భరత్ కుమార్ రెడ్డి, నల్లబెల్లి మాజీ ఎంపీపీ డాక్టర్ బానోత్ సారంగపాణి, మాజీ ఎంపీపీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లలిత యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు సుమిత్రానంద్, మరియు తదితర మాజీ ప్రజ ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 16 వరకే వంటగ్యాస్ వినియోగదారులకు ఈ - కేవైసీ గడువు



**సూర్యాపేట మీడియా టుడే,**
**స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 09.**
వంట గ్యాస్ (ఎ్రా+) వినియోగదారులు ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ (వ-ళ్జ) పూర్తి చేయడానికి ఆగస్టు 16తో గడువు ముగియనుంది. వినియోగదారులు గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పౌర సరఫరాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. గ్యాస్ ఆధారిత యాప్స్ ద్వారా మీ ఫోన్‌లోనే ఈ-కేవైసీ చేసుకోవచ్చు. అలాగే సిలిండర్ డెలివరీ చేసే వ్యక్తిని సంప్రదించి బయోమెట్రిక్ ద్వారా లేదా దగ్గరలోని గ్యాస్ ఏజెన్సీకి నేరుగా వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. కేవైసీ చేసుకోకపోతే సబ్సిడీ ధరలో సిలిండర్ పొందడంలో ఇబ్బందులు రావచ్చు.

# బుద్ధుని బోధనలతోనే శాంతి మార్గం

**- బుద్ధుని నియమాలు పాటిస్తూ వర్షవాస్‌లో పాల్గొనాలి: బోధి దమ్మో**



**భైంసా ఆగస్టు 09: మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
మూడు నెలల పాటు కొనసాగే వర్షవాస్ కార్యక్రమం బౌద్ధ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని, ప్రతి ఒక్కరూ బుద్ధుడు సూచించిన నియమాలను పాటిస్తూ వర్షవాస్ కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని తపవన్ బుద్ధ భూమి, నాందేడ్‌కు చెందిన బంతే బోధి దమ్మో అన్నారు.భైంసా మండల కేంద్రంలోని బుద్ధ విహార్ వద్ద విహార్ టీం ఆధ్వర్యంలో ఆదివారం బుద్ధ వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బంతే బోధి దమ్మో హాజరయ్యారు. తొలుత బుద్ధ విహార్‌లోని బుద్ధుని విగ్రహానికి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రమాబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి అనంతరం కొవ్వొత్తులు వెలిగించి బుద్ధ వందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బంతే బోధి దమ్మో మాట్లాడుతూ.. వర్షాకాలంలో భిక్షువులు ఒకేచోట ఉండి ధర్మాన్ని అధ్యయనం చేయడం, ధ్యానం చేయడం, బుద్ధుని బోధనలను ప్రజలకు తెలియజేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించే కాలమే వర్షవాస్ అని వివరించారు. వర్షవాస్ సమయంలో ప్రతి ఒక్కరూ బుద్ధుని ధమ్మ బోధనలను ఆచరిస్తూ, శాంతి, కరుణ, మైత్రి, అహింస వంటి విలువలను జీవితంలో పాటించాలని సూచించారు.వర్షవాస్ కేవలం ఒక ఆచారం మాత్రమే కాదని, మనలోని చెడు ఆలోచనలను తొలగించుకుని మంచి మార్గంలో నడిచేందుకు ఉపయోగపడే ఆధ్యాత్మిక సాధనగా భావించాలని తెలిపారు. బుద్ధుని మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజంలో శాంతి, సోదరభావం, సమానత్వం పెంపొందుతాయని అన్నారు. బౌద్ధ ప్రజలు వర్షవాస్ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని ధమ్మ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.బుద్ధ వందన కార్యక్రమంలో భైంసా పట్టణం, పరిసర ప్రాంతాలకు చెందిన బౌద్ధ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బుద్ధుని బోధనలు, ధమ్మ సందేశాలను స్మరించుకుంటూ ప్రత్యేక బుద్ధ వందనాలు నిర్వహించారు. విహార్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.భక్తులకు అన్నదానంబుద్ధ వందన కార్యక్రమానికి హాజరై బౌద్ధ ప్రజలకు భైంసా పట్టణానికి చెందిన దుగ్గే వసంత్, శాంతాబాయి శెట్టిభ, గంగుబాయి దుగ్గే కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజనం అందించారు. అన్నదానం నిర్వహించిన కుటుంబ సభ్యులను విహార్ నిర్వాహకులు, బౌద్ధ ప్రజలు అభినందించారు.వర్షవాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని భైంసా బుద్ధ విహార్‌లో భవిష్యత్‌లో కూడా వివిధ ధమ్మ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బౌద్ధ సమాజం ఐక్యంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## నేలకొండపల్లిలోఘనంగాయూత్ కాంగ్రెస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి ఆగస్టు 9 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లి మండల కేంద్రంలోని పోట్టి శ్రీరాములు సెంటర్ లో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు హాజరై జెండానుఆవిష్కరించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,బి బ్లాక్ అధ్యక్షుడు జెర్రీపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి. నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి,సర్పంచ్ బోయిన వేణు,దోసపాటి శేఖర్,వంగవీటి నాగేశ్వరరావు ,మైసాశంకర్, రెడ్డిమళ్ళ బాబు రెడ్డి,నల్లాని మల్లిఖార్జున్ రావు, పసుపులేటి ఉపేందర్,కాసాని లింగయ్య,కైలాసపువెంకటేశ్వర్లు,బోయిననరసింహారావు,కుక్కల ఆదాం,వార్డు సభ్యులు కోడిరెక్కల వినోద్,రాయపూడి రోహిత్,తోటవాసు,సోమనబోయిన సాయి నవీన్,గట్టిగుండ్లవిజయ్,లంజపల్లివీరబాబు ,గోలుసుపవన్, గుండుమహేష్,కోమ్మురి నరేష్,కడియల నరేష్,అనంతునాగేంద్రబాబు,షేక్పాషా,యడవల్లిఅనిల్,మారగాని గోవర్ధన్,కోసూరి రాజా బాబు, కోసూరిపానకాలు, పోన్నంరాంభాస్కర్,సోందు,కోమ్మినేనివిజయ్,మాళోతువీర బాబు,చిలకబత్తినివీరబాబు,మాగంసైదులు,పెద్దపాకముత్తయ్య,బాలెబోయినగోపి,గంధంనాగరాజు,కాసాని చంద్రరావు,ఆవుల వంశీ,పోటు వీరబాబు,కైలాసపు గోపి,తాత అఖిల్,భరత్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన హక్కులు హరిస్తే సహించేది లేదు

**జీవో నంబర్ 3 అమలు చేసి 100% ఏజెన్సీ ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే ఇవ్వాలి**

**చుంచుపల్లి తండాలో గిరిజన హక్కుల కోసం భారీ ర్యాలీ**



**చుంచుపల్లి ఆగస్టు 9 : వినోద్ మీడియా టుడే**
గిరిజనుల హక్కులను పరి రక్షించడంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చుంచుపల్లి తండాలో భారీ ర్యాలీ నిర్వహించారు. 32వ ప్రపంచ గిరిజన దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గిరిజనులే ఈదేశానికి మూలవాసులని అన్నారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదా యాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బంజారా ఆదివాసీ కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు స్థల సేకరణ పూర్తయిందని, త్వరలోనే భవనాలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజన తెగల సంస్కృతి, సంప్రదాయాలకు గొప్ప చరిత్ర ఉందని, వాటిని కాపాడుకోవాలని అన్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రమేష్ నాయక్ బాణోత్ మాట్లాడుతూ జీవో నంబర్ 3ను పున రుద్ధరించడంతో పాటు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని తీసుకువచ్చి 100 శాతం ఏజెన్సీ ఉద్యోగాలను స్థానిక గిరిజనులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 1/70, పేసా తదితర గిరిజన చట్టాలను కఠినంగా అమలు చేయాలని, గోర్ బోలీ భాషకు రాజ్యాంగబద్ధమైన గుర్తింపు కల్పించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు పోలీస్ నియామకాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే గిరిజన హక్కుల సాధన కోసం భారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య మంగీలాల్ నాయక్ అధ్యక్షత వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, మహిళలు, యువత, గిరిజన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావును కలిసిన గజ్వేల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు

**గజ్వేల్ ఫోటోగ్రాఫర్స్ విజ్ఞప్తికి ఎంపీ సానుకూల స్పందన**

**ఫోటోగ్రాఫర్స్ సమస్యలపై ఎంపీతో చర్చ -సంఘ అభివృద్ధికి అండగా ఉంటా ఎంపీ హామీ**

**ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్‌కు ఎంపీ భరోసా**



**గజ్వేల్, ఆగస్టు 9 మీడియా టూ డే**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మెదక్ ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లిబత్తుల నాగరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎంపీని కలిసి పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ గజ్వేల్ మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ రఘునందన్ రావును కోరినట్లు తెలిపారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందించారని, రాబోయే రోజుల్లో సంఘం భవన నిర్మాణానికి మరియు అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎంపీకి ఈ సందర్భంగా అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం ఉపాధ్యక్షుడు డబ్బేట సురేష్, ప్రధాన కార్యదర్శి బాకీ శ్రీనివాస్, కోశాధికారి ఆల్వాల యాదగిరి, సీనియర్ ఫోటోగ్రాఫర్లతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### తెలంగాణస్వాతంత్ర్యసమరయోధులవారసులసంఘం

## రాష్ట్ర అధ్యక్షుడిగా మల్ రెడ్డి రాజశేఖర్ ఏకగ్రీవ ఎన్నిక



**నేలకొండపల్లి ఆగస్టు 9 మీడియా టుడే ప్రతినిధి**
తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్ రెడ్డి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సింగ్ రమేష్ (మహబూబాబాద్) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఉన్న వెంకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగానూతన కమిటీనిఏ కగ్రీవంగాఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లిమండలానికి చెందిన ఏటుకూరి రామారావు కార్యదర్శిగా బాలస్వామి వెంకటేశం, శ్రీదిర్యాల జ్ఞానేశ్వర్ (మహబూబాబాద్) కొండ కోటయ్య (సూర్యాపేట) వి వెంకటేశ్వరరావు (కోదాడ) కోశాధికారిగా కొత్త రమేష్ (ఖమ్మం), లీగల్ అడ్వైజర్ రవీందర్ గుప్తా (మహబూబాబాద్) వి కృష్ణ (మహబూబానగర్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉన్నం వెంకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రానున్న రోజుల్లో వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం సంఘం నూతన అధ్యక్షత ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తమను అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ప్రకటించిన సీనియర్ నాయకులు ఉన్న వెంకయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. రానున్న కాలంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాడుతామని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండిస్వాతంత్ర్యసమరయోధులు,వారికుటుంబాలవారసులు పాల్గొన్నారు.

మీడియా టుడే
సోమవారం,ఆగస్టు 10, 2026

## మృతుడు కొత్తపల్లి మల్లయ్య కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం అందించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపాడు గ్రామంలో శనివారం రాత్రి కొత్తపల్లి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి ఆదివారం రోజు ప్రగడా సానుభూతితో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ 5,000 /రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ సుంకరి మంజుల పరుశురాములు,మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్,మాజీ సర్పంచ్ ఫోరండ్ల లింగయ్య, బిఆర్ఎస్ నాయకులు గజ్జెల్లి శంకర్,లక్కర్సు సత్యనారాయణ, కొత్తపల్లి నరసింహ, కొత్తపల్లి పెంటయ్య, కొత్తపెల్లి సుధాకర్, గజ్జెల్లి మహేష్, గజ్జెల్లి పరుశరాములు, కోళ్ల పరుశరాములు, కొత్తపెల్లి యాదగిరి,కొత్తపల్లి శంకరయ్య, కొత్తపెల్లి గోవర్ధన్, కృష్ణమూర్తి, కొత్తపల్లి రాములు, కొత్తపల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో కేసీఆర్ కు ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ శ్రేణులు

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఆదివారం రోజు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఉద్యమ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మకు హాజరయ్యేందుకు బయలదేరిన బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆలేరు పట్టణంలోని163వ జాతీయ రహదారిపై ఇమ్మడి ఫిల్టర్ కాఫీ వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున ఘనస్వాగతం పలికారు. మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఆలేరు ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైఎస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,తదితర నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు.

## యువత ఉన్నతస్థాయికి ఎదగాలి




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 9(మీడియా టుడే:**
యువత ఉన్నతస్థాయికి ఎదగడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి యువశక్తి, ఎంఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణను ఆదివారం ప్రారంభించారు. తొలిరోజే అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఆర్థిక ఇబ్బందులతో యువత ఉద్యోగావకాశాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ల విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరగా నోటిఫికేషన్ వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభ్యర్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. మల్‌రెడ్డి యువశక్తి సారథి మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. నిపుణుల పర్యవేక్షణలో ఉచిత శిక్షణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజు, సీఐ మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు

### సంప్రదాయ వస్త్రధారణలో మహిళల బోనాల సమర్పణ..

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్:** మున్సిపల్ పట్టణ పరిధిలోని మహంకాళి నగర్‌లో ముత్యాల పోచమ్మ బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను ఎత్తుకొని ముత్యాల పోచమ్మ అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల వేడుకల్లో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భాజా భజంత్రీల నడుమ మహిళలు, యువతులు ఉత్సాహంగా బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. దీంతో మహంకాళి నగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బోనాల వేడుకల్లో పాల్గొని ముత్యాల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మహంకాళి నగర్‌లో సందడి నెలకొంది. ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు, మహిళలు, యువతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# తెలంగాణ చేయూత పెన్షన్

### సూర్యాపేట జిల్లా ప్రజలకు తెలియజేయునది

**సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్ 09.**
తెలంగాణ చేయూత పెన్షన్ ఇందుమూలంగా సమస్త గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ ప్రభుత్వము చేయూత పెన్షన్ పథకము కొరకు దరఖాస్తుల స్వీకరణ ను అధికారికంగా ఈ రోజున ప్రారంభించినది. వితంతు పెన్షన్ కొరకు.) నూతన అప్లికేషన్ ఫారం2) ఆధార్ కార్డు జిరాక్స్3) రేషన్ కార్డు జిరాక్స్4) భర్త మరణ ధ్రువపత్రం జిరాక్స్5) కుల ధ్రువపత్రం జిరాక్స్6) ఆదాయ ధ్రువపత్రం జిరాక్స్7) భూమి పాస్ పుస్తకం జిరాక్స్ 8) ఫోన్ నెంబర్9) ఒక ఫోటో.దీ) దివ్యాంగుల పెన్షన్ కొరకు.1) నూతన అప్లికేషన్ ఫారం2) ఆధార్ కార్డు జిరాక్స్3)రేషన్ కార్డు జిరాక్స్4)సదరం సర్టిఫికెట్ జిరాక్స్5) కుల ధ్రువపత్రం జిరాక్స్6) ఆదాయ ధ్రువపత్రం జిరాక్స్ 7)భూమి పాస్ పుస్తకం జిరాక్స్ 8)ఫోన్ నెంబర్9) ఒక ఫోటో.జ) ఒంటరి మహిళల పెన్షన్ కొరకు.1) నూతన అప్లికేషన్ ఫారం2) ఆధార్ కార్డు జిరాక్స్3)రేషన్ కార్డు జిరాక్స్4) విడాకుల ధ్రువపత్రం5) కుల ధ్రువపత్రం జిరాక్స్6) ఆదాయ ధ్రువపత్రం జిరాక్స్ 7)భూమి పాస్ పుస్తకం జిరాక్స్ 8)ఫోన్ నెంబర్9) ఒక ఫోటో.ణ) కల్లుగీత కార్మికుల పెన్షన్ కొరకు.1) నూతన అప్లికేషన్ ఫారం2) ఆధార్ కార్డు జిరాక్స్3)రేషన్ కార్డు జిరాక్స్4) కల్లుగీత కార్మికుల ధ్రువ పత్రం5) కుల ధ్రువపత్రం జిరాక్స్6) ఆదాయ ధ్రువపత్రం జిరాక్స్ 7)భూమి పాస్ పుస్తకం జిరాక్స్ 8)ఫోన్ నెంబర్9) ఒక ఫోటోపైన తెలిపిన ధృవపత్రంలను గ్రామపంచాయతీ కార్యాలయమునకు అందించగలరు చీశీవ::గతంలో
గ్రామపంచాయతీ కార్యాలయం నందు దరఖాస్తులు ఇచ్చిన వారు మరొకసారి ఇవ్వవలసిన అవసరం లేదు లిఇప్పటివరకు ఆన్లైన్ చేయనివారు
దరఖాస్తు చేయగలరు అప్లికేషన్ ఫారం తప్పనిసరిగా జతపరచవలెను.

## స్వాతంత్రసమరయోధులకుటుంబాలను జాతీయకుటుంబాలుగాగుర్తించిప్రభుత్వంఆదుకోవాలి

### తెలంగాణస్వాతంత్రసమరయోధులసంస్థరాష్ట్ర అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య డిమాండ్

**నేలకొండపల్లి ఆగస్టు 9 మీడియా టుడే ప్రతినిధి**
స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడుఉన్నం వెంకయ్య డిమాండ్ చేశారు.
క్విట్ ఇండియా ఉద్యమం, పోరాట స్ఫూర్తితో, నాటి తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలను జాతీయ కుటుంబాలుగా గుర్తించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వున్నం వెంకయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుల వారసుల సంస్థ రాష్ట్ర స్థాయి సమావేశం వెంకయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఉన్నంవెంకయ్యఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్రంలో స్వాతంత్ర సమరయోధులను, వారి వారసులను గత పాలకులు పట్టించుకోలేదన్నారు. నాటి ఉద్యమంలో పాల్గొన్న యువజన కుటుంబాలు ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదరణకు నోచుకోకపోవడంతో వారి కుటుంబ పోషణ, జీవనం భారంగా మారిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ చీఫ్, ఎంఎల్సి బి.మహేష్ కుమార్ గౌడ్లు సత్వరమే స్పందించి, 15న జరిగే దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శుభ సందర్భంగా ,స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న సమరయోధుల వారసులకు సముచితమైన గౌరవం ఇవ్వాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో వార్డ్ కౌన్సిలర్గాఎన్నికైనస్వాతంత్రోద్యమ వారసురాలైన చీదిరాల అరుణ-జ్ఞానేశ్వర్ను, శాలువతో వెంకయ్య సన్మానించారు. సమావేశానికి విచ్చేసిన సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వెంకయ్యను, స్వాతంత్ర సమరయోధులు తన్నులు వెంకటేశ్వరరావు, నూకల లింగారెడ్డి, కస్తూరి ఈశ్వరయాలతో పాటు లీగల్ అడ్వైజర్ బి.రవీంద్ర గుప్తాలను ఘనంగా సన్మానించారు. సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసినస్వాతంత్రసమరయోధుల ఉద్యమ వారసులందరికీ జాతీయ జెండాలను వెంకయ్య పంపిణీచేశారు. ఈసమావేశంలో స్వాతంత్ర సమరయోధుల వారసుల రాష్ట్ర ప్రతినిధులు మల్ రెడ్డి రాజశేఖర్, సింగు రమేష్, ఏటుకూరి రామారావు, చిలుకపల్లి ముత్తిలింగంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వారసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కన్నులపండువగా మెదర్‌బస్తీ బోనాల జాతర

### డప్పుల మోత పోతురాజుల విన్యాసాలు శివశక్తుల పూనకాలు

### పోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ



**కొత్తగూడెం,ఆగస్టు 9: వినోద్ మీడియా టుడే**
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం పరిధిలోని మెదర్‌బస్తీలో బోనాల జాతర మహోత్సవం ఆదివారం కన్నుల పండువగా జరిగింది. శేషు స్వామి, బట్టు దుర్గ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బస్తీ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మెదర్‌బస్తీ నుంచి ప్రారంభమైన బోనాల శోభాయాత్ర పెద్దబజారు, సూపర్‌బజారు మీదుగా రైతు బజార్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయం వరకు ఉత్సాహంగా సాగింది. డప్పుల మోతతో వీధులు మార్మోగగా మహిళలు తలపై బోనాలు మోస్తూ సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల పూనకాలు బోనాల ఊరేగింపునకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువత ఉత్సాహంగా పాల్గొనడంతో ప్రధాన వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను పోచమ్మ అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలుఈ సందర్భంగా బోనాల నిర్వహణ పెద్దలు శేషు స్వామి, బట్టు దుర్గ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో బోనాల జాతర నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బానోత్ కళావతి, వట్టం విజయ, కంగళ రామలక్ష్మి తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు .భక్తులకు అన్నదానంఅనంతరం భక్తులు స్థానికుల కోసం నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్తీ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. బోనాల జాతర విజయవంతానికి సహకరించిన బస్తీ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు, ప్రజాప్రతినిధులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వలిగొండ మండల కేంద్రంలో అమరవీరుల యాదిలో చైతన్య యాత్రకు స్వాగతం పలికిన కల్లుగీత కార్మికులు

### కల్లుగీత ఉద్యమంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ చైతన్య యాత్ర



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 09**
గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత ఉద్యమంలో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ సాగుతున్న అమరుల యాదిలో చైతన్య యాత్ర ఆదివారం రోజు వలిగొండ మండలానికి చేరుకున్న సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడం జరిగినది. ఈ కార్యక్రమానికి మద్దెల రాజయ్య అధ్యక్షత వహించడం జరిగింది. గీతం నెల చైతన్య యాత్ర రథసారథులైన రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కార్మికుల సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు గీత కార్మికుల పెన్షన్ 4,000/- రూపాయలు ఇవ్వాలని వృత్తిలో ప్రమాదానికి గురైన గీత కార్మికులకు 10 లక్షల రూపాయల వరకు పెంచాలని వైన్ షాపులో 25% గీత కార్మికులకు ఇవ్వాలని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని అదేవిధంగా మండలంలోని గీత కార్మికులకు అందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని అన్నారు. కాటమయ్య రక్షణ కవచం ద్వారా గీతా కార్మికులకు జరిగే ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ప్రమాదాలు గురైన వెంటనే ఎక్స్ గ్రేషియా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధక్షులు రాగీరు కిష్టయ్య కార్యదర్శి జయరాములు ఆంజనేయులు మండల కార్యదర్శి పల్సం స్వామి పబ్బతి మల్లేశం రేకల లక్ష్మీనారాయణ కొండూరు అంజయ్య శ్రీకాంత్ దంతూరి అంజయ్య లింగస్వామి గంధమల్ల గోపాల్ మద్దెల సందీప్ గ్రామ సొసైటీ అధక్షులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం గిరిజన భవన్ నందు ప్రపంచ ఆదివాసి దినోత్సవం అధికారికంగా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఫిరంగి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాలోత్ రామదాసు నాయక్ వైరా ఎమ్మెల్యే , మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సకాలంలో చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, గిరిజన జాతులకు సమన్వయం చేయాలని, ప్రభుత్వం ఆదివాసులకు ఉపాధి కల్పించేందుకు అనేక రకాల పథకాలు ఉద్యోగాలు ఇస్తుందని, గిరిజన బిడ్డలు చదువులో రాణించాలని, గిరిజన పండుగలు, గిరిజనుల అభివృద్ధి కోసం నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని వారు ప్రసంగిస్తూ ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధులు శ్రీ బానోత్ వీరు నాయక్ టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ...ఏజెన్సీ ప్రాంత హక్కులు, గిరిజనుల అభివృద్ధికి అధికారులు ముందస్తు ప్రణాళికతో ఉండాలని, అన్ని గిరిజన తెగలకు సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. తెలంగాణ గిరిజన సంక్షేమ సంఘం నాయకులు భూక్య వీరభద్రం,శ్రీ రామ్మూర్తి నాయక్ అయిబ్స్ జిల్లా అధ్యక్షులు, గిరిజన సంక్షేమ సంఘం నాయకులు రామ్మూర్తి నాయక్, కిషన్ నాయక్, వీరన్న, బస్కినాయక్ అయిబ్స్ , భీముడు నాయక్ అయిబ్స్ నాయకులు,ఖమ్మం జిల్లా అధ్యక్షులు ట్రస్టఫ్ మంగ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ట్రస్టఫ్ బద్రు నాయక్, బంజారా నాయకులు రాంబాబు , తారా దేవి అయిబ్స్ మహిళా అధ్యక్షురాలు, సేవాలాల్ సేన విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు సాయి కుమార్ ,మంగీలాల్ జాదవ్ లైవ్ ,ట్రస్టఫ్ ఉపాధ్యాయ నాయకులు రాందాస్, సీతారాం, రమేష్, బాలాజీ, రాంజీ, మత్రు నాయక్, శ్రీనివాస్, హరి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు

### మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 9**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి,ఎన్టీఆర్ నగర్, రాయదుర్గం గ్రామాల్లో ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజలు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారుఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికీ అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.ఆషాడ, శ్రావణ మాసాల్లో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు.మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక అని అన్నారుఅమ్మవారికి నైవేద్యం సమర్పించి చీడ పీడల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ భక్తులు గ్రామ దేవతను మొక్కుకుంటూ ఘనంగా నిర్వహించే వేడుక బోనాలు అని అన్నారు. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు అన్నారు ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ అధ్యక్షులు, బీజేపీ పార్టీ నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు ,భక్తులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు

### సంప్రదాయ వస్త్రధారణలో మహిళల బోనాల సమర్పణ.

### . ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్:** మున్సిపల్ పట్టణ పరిధిలోని మహంకాళి నగర్లో ముత్యాల పోచమ్మ బోనాల పండుగను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను ఎత్తుకొని ముత్యాల పోచమ్మ అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల వేడుకల్లో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భాజా భజంత్రీల నడుమ మహిళలు, యువతులు ఉత్సాహంగా బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. దీంతో మహంకాళి నగర్లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బోనాల వేడుకల్లో పాల్గొని ముత్యాల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.బోనాల వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మహంకాళి నగర్లో సందడి నెలకొంది. ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు, మహిళలు, యువతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి

**సిరి లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 9**



శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యాలయ గురువర్యులు కుమారి శ్రీదేవి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, గణేశా పంచరత్న, అడవులు, శ్లోకాలు, వర్ణం, ఇందరికి భయము ఇచ్చు ,భాగ్యదా లక్ష్మి , శ్రీమన్నారాయణ మొదలైన అంశాలను కళాకారులు సంయుక్త, వంశిత,తరుణి, , గ్రీష్మ , లాస్య , రన్విత , ధన్య , శిశిత , శ్రీవిద్య , సురేఖ, శాన్వి, అవంతిక మొదలైన ప్రదర్శించి మెప్పించారు.

# నాగ భీమ్ డైరీలో ఆగస్టు 9 నేడు ప్రపంచ పుస్తక దినోత్సవం

### అక్షరమేఆయుధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుస్తక ప్రయాణం




**నేలకొండపల్లి ఆగస్టు 9 మీడియా టుడే ప్రతినిధి**
మనుషులు నివసించడానికి, హోదాను చాటుకోవడానికి పెద్ద పెద్దభవనాలు నిర్మించుకుంటారు. కానీ, ప్రపంచ చరిత్రలోనే పుస్తకాల కోసం ప్రత్యేకంగా ఒక భవనాన్ని నిర్మించుకున్న అరుదైన మహా మానవీయులు డా.బి.ఆర్. అంబేద్కర్.ముంబైలోని దాదర్లో ఆయన నిర్మించుకున్న రాజగృహ' కేవలం నివాసం మాత్రమే కాదు,అది దాదాపు 50 వేల పుస్తకాలతో నిండిన ఒక జ్ఞాన నిధి. ప్రపంచంలోనే ఒక వ్యక్తికి ఉన్న అతిపెద్ద వ్యక్తిగత గ్రంథాలయాల్లో ఇది ఒకటిగా నిలిచింది.బతకడానికి రొట్టె.జీవించడానికి పుస్తకండా. బాబాసాహెబ్ అంబేద్కర్ దృష్టిలో పుస్తక పఠనం అంటే కేవలం కాలక్షేపం కాదు; అది ఒక సామాజిక విప్లవం, ఆత్మగౌరవ పోరాటం. ఆయన తరచూ ఒక మాట చెప్పేవారుమీ వద్ద రెండు రూపాయలు ఉంటే, ఒక రూపాయికి రొట్టె, మరొక రూపాయికి పుస్తకం తీసుకోండి. రొట్టె మీకు శక్తిని ఇచ్చిబతకడానికిసహాయపడితే, ఆ పుస్తకం ఎలా జీవించాలో నేర్పుతుంది."ఈ మాటలు కేవలం ఒక సందేశం కాదు, ఆయన జీవిత విధానం. రోజుకు 18 గంటల పాటు నిరంతరం చదివేవారు. పరిశోధనలో మునిగిపోతే ఏకధాటిగా 50 నుండి 60 గంటలు చదివిన సందర్భాలు ఉన్నాయి.పుస్తకాల కోసం సాగించిన తపస్సు1938 లో అమెరికన్ రచయిత జాన్ గుంథర్ తన 'ఇన్‌సైడ్ ఏషియా' (×అంఱుఎవ ూంఱు) పుస్తకంలో డా. అంబేద్కర్ పుస్తకాల ప్రేమాన్ని చూసి ఆశ్చర్యపోయారు. అప్పటికే ఆయన దగ్గర 8,000 పైగా పుస్తకాలు ఉండేవి. 1956 లో ఆయన మరణించే సమయానికి ఆ సంఖ్య 50,000 కు చేరింది. లండన్, న్యూయార్క్ నగరాల్లో చదువుకునే రోజుల్లో తినడానికి తిండి లేకపోయినా, పాత పుస్తకాల షాపుల చుట్టూ తిరిగి పుస్తకాలు కొనేవారు. లండన్ నుండి భారతదేశానికి తిరిగి వస్తున్నప్పుడు ఆయన తెచ్చుకున్న పుస్తకాల పెట్టెలు ఓడ ప్రమాదంలో మునిగిపోతే, పిల్లలను కోల్పోయినంతగా బాధపడ్డారని అంటారు. ప్రముఖ ఆంగ్లేయ అధికారులు ఒక సందర్భంలో 500 మంది గ్రాడ్యుయేట్లను ఒకవైపు నిలబెట్టి, డా. అంబేద్కర్ జ్ఞానంతో పోటీ పెట్టినా ఆయననే గెలుస్తారు"అని వ్యాఖ్యానించారు.సమాజాన్ని మార్చేదివ్యదీపాలుడా.అ ంబేద్కర్మూఢనమ్మకాలను, వ్యక్తి పూజను తీవ్రంగా నిరసించారు. జ్ఞానమే మనిషికి నిజమైన విముక్తినిఇస్తుందనినమ్మారు.ఆత్మగౌరవం ు జ్ఞానం గుడులు, గోపురాల కంటే పాఠశాలలు, గ్రంథాలయాల నిర్మాణానికే ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. దేవాలయం యాచకులను తయారుచేస్తే, గ్రంథాలయం దేశాన్నినడిపించేనాయకులనుతయారు చేస్తుందనిచెప్పారు. ఆలోచించేవిచక్షణ:ఎవరుఏమిచెప్పినాగుడ్డిగానమ్మకుండా, చదివినజ్ఞానంతో,సొంతవిచక్షణతోఆలోచించాలనిపిలుపునిచ్చారు.బోధించు -సమీకరించు -పోరాడు: విద్య ద్వారా వికాసం పొంది, సంఘటితమై సమాజంలో మార్పు కోసం కృషి చేయాలనికోరారు.రచనల ద్వారా ప్రపంచానికి అందించిన వెలుగులుడా.అంబేద్కర్ కేవలం పుస్తకాలు చదవడమే కాదు,సమాజంలోఉన్నఅసమానతలను, ఆర్థిక వ్యవస్థలను లోతుగా అధ్యయనం చేసి అనేకగ్రంథాలు రచించారు.ముఖ్యమైన గ్రంథాలు(1)ది ప్రాబ్లమ్ ఆఫ్ ది రూపీ (ఫ్రవ్ర్తిశీbశ్రవఎశీట్‌ ్తీవ ఖబజూవవ)భారత రిజర్వ్ బ్యాంక్ (=దీ×) ఏర్పాటుకు ఇదే ప్రాతిపదిక.(2)యాన్ హిలేషన్ ఆఫ్ క్యాస్ట్ (‌ూఅఅఱష్ట్రఱశ్రీa్‌ఱశీఅ శీట ఝుర్‌వ)కుల నిర్మూలనపై రాసినచారిత్రాత్మక చన(3).హూ వర్ ద శూద్రాస్? (‌ఔష్ట్రశీ ఔవతీవ ్‌ష్ట్రవ వాష్ట్రబంతీa్‌?) సామాజిక చరిత్రపై పరిశోధన.(4)థాట్స్ ఆన్ పాకిస్తాన్ (ఊష్ట్రశీబస్ష్ట్ర్‌ శీఅ ూaస్‌ఱర్‌aఅ) దేశ విభజన ముందే పరిస్థితులను విశ్లేషించిన గ్రంథం.(5)ది బుద్ధ అండ్ హిస్ ధమ్మ (ఫ్రవ్ర ఔబససష్ట్రa aఅస ష్ట్రఱర ణష్ట్రaఎఎa) -- ఆయన చివరి మహత్తర రచన.ఇవే కాక ఆర్థిక, రాజకీయ, చట్టపరమైన విషయాలపై పదుల సంఖ్యలో పుస్తకాలు, వ్యాసాలు వ్రాశారు. చివరకు భారత రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యతను కూడా తన మేధస్సుతో విజయవంతంగా నిర్వహించారు.పుస్తకం అనేది మనోమాలిన్యం అనే చీకటిని తొలగించే దీపం. జాతీయ పుస్తక దినోత్సవం సందర్భంగా బాబాసాహెబ్ జీవితం మనకు ఇచ్చే గొప్ప సందేశం ఒక్కటే: చదవడం అలవాటు చేసుకోండి. జ్ఞానాన్ని పెంపొందించుకోండి. ఆ జ్ఞానంతో సమాజంలో మంచి మార్పు కోసం నిలబడండి.

# నెల నెల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### ప్రతినెలపేదలకుఅందుతున్న అధునాతన వైద్య సేవలు

### వైద్య శిబిరంలో సేవలు పొందిన118 మంది రోగులు



**నేలకొండపల్లి ఆగస్టు9 మీడియా టుడే ప్రతినిధి**
సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 44వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 118మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీ, జీర్ణకోశ సమస్యలకు వైద్య చికిత్సలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావుమాట్లాడుతూఎన్టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులచేప్రజలకు అధునాతనమైనవైద్య సేవలుఅందిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో వైద్యులు, ఎన్టీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు, సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రజలు ప్రశంసించి సద్వినియోగం చేసుకోవడం సంతృప్తినిస్తుందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న కాలంలో ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎన్టీఆర్ ఫౌండేషన్ నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ భారవి చీకటి ఎండి, డీఎం, (గ్యాస్ట్రోఎం టరాలజిస్ట్), డాక్టర్ బజ్జూరి రాజేష్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ ఫిజీషియన్), పి సుబ్బారావు వైద్యనిపుణులకు, వైద్య సేవలకు సహకారం అందించినవాలంటీర్లకుఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి,మాత్రలు వేసుకునే విధానంలోసేవలందించి ,గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీషా , వసుంధర ఒకేషనల్ విద్యాలయం ప్రిన్సిపల్ ఈగ అనిల్ కుమార్ వారి విద్యార్థినులకు ఎన్టీఆర్ ఫౌండేషన్ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి కీర్తిశేషులు మాటూరి శేషగిరిరావు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ సెక్రటరీ కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు,మందడపు శ్రీనివాసరావు, షేక్ జమాల్ పాషా,వాలంటీర్ సేవలు అందించిన, వల్లంపట్ల రామారావు , కొత్త సోమశేఖర్, దండా సైదారావు సిరికొండ ఉమామహేశ్వరి, సిరికొండ నాగేశ్వరరావు, సామాల మల్లికార్జునరావు, బొడ్డు బాబూరావు తదితరులు భాస్కరరావు, షేక్ అబ్దుల్ నబీ, ఏలూరి కోదండ పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనమే హత్యకు కారణం

### వృద్ధురాలి హత్య,దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

### ఇద్దరు నిందితుల అరెస్ట్ - రూ.1.50 లక్షల గోల్డ్ లోన్, బంగారు బిళ్లలు స్వాధీనం



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య, దోపిడీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం, ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈ దారుణానికి పాల్పడినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి వెల్లడించారు. తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం.. పిండిప్రోలు గ్రామానికి చెందిన ఐతనబోయిన ప్రశాంత్ (26) చికెన్ షాప్ నిర్వహిస్తున్నాడు. మద్యం సేవించడంతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాడు. తన చికెన్ షాప్ సమీపంలో నివసించే వృద్ధ దంపతులపై నిఘా పెట్టిన ప్రశాంత్.. వృద్ధురాలు సుగుణ మెడలో తరచూ బంగారు ఆభరణాలు ఉండటాన్ని గమనించి వాటిని దోచుకోవాలని పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు.జూలై 17 అర్ధరాత్రి సుగుణ ఇంటికి వెళ్లిన ప్రశాంత్.. ఆమె మెడలోని బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కునేందుకు ప్రయత్నించాడు. వృద్ధురాలు ప్రతిఘటించడంతో తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్డుతో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం ఆమె మెడలోని బంగారు చైన్, నల్లపూసల చైన్‌కు సంబంధించిన బంగారు బిళ్లలను దోచుకుని అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు.కేసు నమోదు చేసుకున్న కూసుమంచి సర్కిల్ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. కూసుమంచి సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో ఎస్సై దివ్య, సిబ్బందితో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం, నిఘా ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం తిరుమలాయపాలెం రోడ్డులో ప్రధాన నిందితుడు ఐతనబోయిన ప్రశాంత్‌తో పాటు అతనికి సహకరించిన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాలినేర్వారం గ్రామానికి చెందిన సరగండ్ల మహేష్ (20)ను పోలీసులు అరెస్ట్ చేశారు.హత్య అనంతరం దోచుకున్న బంగారు చైన్‌ను ప్రశాంత్ తన వరుసకు బామ్మర్ది అయిన మహేష్‌కు ఇచ్చినట్లు దర్యాప్తులో తేలింది. మహేష్ ఆ బంగారాన్ని ఖమ్మంలోని ఓ బ్యాంకులో తన పేరుతో తాకట్టు పెట్టి రూ. 1.50 లక్షల గోల్డ్ లోన్ పొందినట్లు పోలీసులు వెల్లడించారు.నిందితుల నుంచి తొమ్మిది బంగారు బిళ్లలు, గోల్డ్ లోన్‌కు సంబంధించిన పత్రం, రెండు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన సీఐ సంజీవ్, ఎస్సై దివ్య, సిబ్బంది కె. జగదీష్, పి. సంతోష్, జె. నాగరాజు, హరికృష్ణతో పాటు పోలీస్ సిబ్బంది పూర్ణచందర్ రావు, శ్రీలత, కిషన్, రాంబాబు, తౌంట శ్రీనులను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ తిరుపతిరెడ్డి తెలిపారు.

## ట్రాలీఆటోఢీకొనిగండురంగయ్య మృతి
### నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి




**నేలకొండపల్లి ఆగస్టు 9 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల పరిధిలోనిఅమ్మగూడెం గ్రామానికి చెందిన గండు రంగయ్య(55)సుతారి మేస్త్రి, మృతి చెందారు. ఈ మేరకు రంగయ్య కూతురు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రంగయ్య కూతురి కథనం ప్రకారం. శనివారం సాయంత్రం. ఇంటి నుంచి తన టీవీఎస్ ఎక్సెల్ బండి పై వెళ్లి తిరిగి రాత్రి సమయంలో అమ్మగూడెం గ్రామ శివారులో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు తన టీవీఎస్ ఎక్సెల్ బండితో నిలబడి ఉండగా. కూసుమంచివైపు నుండి నెలకొండపల్లి వైపు వెళ్తున్న అప్పి ట్రాలీ ఆటో నడిపే వ్యక్తిఅతివేగంగా అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగానడుపుకుంటూ వచ్చి వెనక నుండి ఢీకొట్టడంతో రంగయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయంతెలిసి కుటుంబ సభ్యులు వెంటనే నెలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రధమ చికిత్స చేయించి అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్ళగా డాక్టరు చూసి చనిపోయినారని చెప్పారని చెప్పారు.ట్రాలీ ఆటోతో గుద్దిన ప్రజాపతి ప్రకాష్ పై గండు రంగయ్య కూతురు కన్నా అనూష ఫిర్యాదు చేయగా నేలకొండపల్లి ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## CPS రద్దు,PRC అమలు కోసం తపస్ పోరాటం
### జిల్లా అధ్యక్షులు దత్తాత్రి



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (ఝాఖా) నారాయణ ఖేడ్ డివిజన్ సమావేశం స్థానిక శిశుమందిర్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని,ౕా=జ వెంటనే ప్రకటించి, ణూ బకాయిలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ,ముఖ్య మంత్రి గారి ప్రధాన ఎన్నికల హామీ ఐయిన జూూ రద్దును పూర్తిగా మర్చిపోయారని అన్నారు.ప్రి ప్రైమరీ బడులల్లో కొత్త నియామకాలు పూర్తి చేయాలని కోరారు. లేదంటే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పెద్ద ఎత్తున అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్త ఇప్పటి వరకు 20 వేల మొక్కలు స్వయంగా నాటి మంజీరా పరివాహక ప్రాంతంలో మొక్కలు నాటుతూ ప్లాస్టిక్ తొలిగిస్తున్న మన ప్రాంత వాసి జ్ఞానేశ్వర్ ను ఝాఖా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసారు.ఇందులో రాష్ట్ర సేవ కో కన్వీనర్ చంద్రశేఖర్ ఆచార్య ,జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్,జిల్లా బాధ్యులు వినయ్,రాజయ్య, రాజశేఖర్,ఇతర బాధ్యులు రతన్ సింగ్, మచ్చుందర్,మహేశ్,పద్మ నాభం, రాజు, జగదీశ్వర్, లు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 9 :**



లాల్ దర్వజ్ బోనాల సందర్భంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో కలిసి ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హైదరాబాద్ లోని కట్ట మైసమ్మ అమ్మ వారిని, సింహవాహిని మహంకాళి అమ్మ వారిని మరియు ఆది లక్ష్మి అమ్మ వార్లను దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మ వారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి పండుగ ప్రకృతితో ముడిపడి ఉందని బోనాల ఉత్సవాలనేటివి ఆచార సాంప్రదాయాలకు సంబంధించిన వ్యవహారమని అందరి పై అమ్మవారి కరుణ కటాక్షాలు ఉండాలని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోస్తావా వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగసు**



: ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా, బీఎన్ సంతోష్ ఐఏఎస్ సంచాలకులు గిరిజనసంక్షేమ ముహైద రాబాద.రాహుల్ శర్మ జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి లెనిన్ వట్సల్ టొప్పో ఐఏఎస్ ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ ఏటూరునాగారం ఆదేశాల మేరకు అధికారికంగా ఐటీడీఏ కార్యాలయ సముదాయాలు మహదేవపూర్ నందు ఆదివాసీ గిరిజన నాయకులు, ప్రజలు మరియు విద్యార్థుల సమక్షములో, ఆదివాసీ పోరాట వీరుడు స్వర్గీయ కొమురం భీమ్ శిలా విగ్రహానికి పూలమాల సమర్పించి, ఆదివాసీల జెండా ఎగరవేసి ప్రపంచ ఆదివాసీ దినోస్త్సవము ఘనంగా జరుపుకోవడం జరిగింది. అదేవిధంగా భూపాలపల్లి జిల్లా కేంద్రములో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఆదివాసీ నాయకుల సమక్షంలో కొమురం భీం శిలా విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోస్తవము జారుపోవడము జరిగింది.ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో ఆదివాసి ప్రజలు ఉద్యోగులు, గౌరవ ప్రజాప్రతినిధులు పాల్గొని,ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి ప్రజలు మరియు అందరూ గిరిజన ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని గొట్టిముక్కుల నాగసాగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జయ శంకర్ భూపాలపల్లి గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గొడ్డలితో నరికి కొడుకును చంపిన తండ్రి రిమాండ్ కు తరలింపు
### రవీందర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ , మీడియా టుడే , ఆగస్టు 09**

కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కపేట గ్రామానికి చెందిన గుడిపేట రాఘవులు ఏ రాఘవరెడ్డికి ఒక కొడుకు, కూతురు ఉండగా, కొడుకు గుడిపేట రాజేందర్ ఏ పని చేయకుండా తండ్రి ని వేధించడం, కొట్టడం మరియు అప్పులు కట్టకుండా గొడవలు చేయడం చేస్తుండేవాడు.ఈ క్రమంలో శనివారం రోజు మధ్యాహ్నం రాజేందర్ తో ఫ్యాన్ విషయంలో తండ్రితో గొడవపడి కొట్టాడు. దీంతో విసిగిపోయిన తండ్రి రాఘవరెడ్డి.. "వీడు బ్రతికి ఉంటే ఎప్పటికైనా నాకు ఇబ్బందే, నన్ను కూడా చంపుతాడు" అని భావించి, అదే రోజు సాయంత్రం 05:00 మరియు 06:00 గంటల మధ్యలో నిద్రపోతున్న రాజేందర్పై గొడ్డలితో తలపై మొఖంపై నరికాడు. ఈ దాడిలో తీవ్ర గాయాలపాలైన రాజేందర్ ప్రస్తుతం వీ+వీ ఎం జి ఎం వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ ఘటనపై విచారణ జరిపి, నిందితుడు గుడిపేట రాఘవులు రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకొని, ఆదివారం రోజు చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.ఈ సందర్భంగా సి ఐ , కేసు విచారణ త్వరగా పూర్తి చేసిన ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి తో పాటు, స్టేషన్ సిబ్బంది ని అభినందించారు.

# బద్లావ్ జరూరి హై మార్పు రావాలని కరపత్రం ఆవిష్కరణ
### కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనను నిరసించండి
### సీపీఐ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి

**ఇలంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 09 :**

కేంద్రంలోని బీజేపీ ప్రజా వ్యతిరేఖ ను నిరసించడిని ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...ఆగస్టు 6 నుండి 14 వరకు దేశవ్యాప్త రాజకీయ ప్రచారం పాదయాత్రలకు సిపిఐ పిలుపునిచ్చింది. ఈ పాదయాత్రలు 2026 సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగబోయే "బద్లావ్ జరూరీ హై" ( మార్పు అత్యవసరం) ర్యాలీలతో ముగుస్తాయి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగు ఈ పాదయాత్రలను సెప్టెంబర్ 1న మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ పిలుపులో భాగంగా ఈ రోజు మండలంలోని పొత్తూర్ గ్రామ బస్టాండ్ అవరణలో కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. అలాగే రేపు జరగబోవు బైక్ ర్యాలీ జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి. సార్వత్రిక విద్య, ఆరోగ్యం అందుబాటులోకి తేవాలి. అలాగే పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధత కల్పించాలి. ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలి. మహిళా రిజర్వేషన్ తక్షణం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించాలి అన్నారు. బ్యాలెట్ పేపరు పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అలాగే దళిత ఆదివాసీలపై దాడులను నిలిపివేయాలి. మహిళలలకు రక్షణ కల్పించాలి. నేడు భారతదేశంలో ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశబ్దం క్రమంగా ఆందోళన నిరషా మరియు పెరుగుతున్న కష్టాలకు దారి తీసింది ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి ఉపాధి సంక్షేమం సుపరిపాలన మరియు మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం భరించలేనీ ద్రవ్యోల్బణం ధరల పరుగుదల విస్తరిస్తున్న అసమానతలు బలహీనపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుంచించుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు ప్రభుత్వం సామాజిక లను ఉద్రిక్తలను ఏరుకుంటుంది అయినాప్పటికీ మోదీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలని కోరినప్పుడల్లా ఈ చర్చను ఇతర అంశాల వైపునకు మళ్లిస్తున్నారు సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్నారు మత విద్వేషాలతో యువతను ప్రజలను పక్కదారి పట్టిస్తూ కాలం గడుపుతున్న పరిస్థితి ఉందన్నారు. మొన్నటికి మొన్న నీటి పరీక్ష పేపర్ లింకుతో దేశమంతటా విద్యార్థులు ఆందోళనలతో జంతర్ మంతర్ వద్ద విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని అలుపెరుగని పోరాటాలు చేస్తున్న విద్యార్థులపై దాడులు నాటి చార్జీలతో భయభ్రాంతులకు గురిచేసిన మూడు ప్రభుత్వానికి భవిష్యత్తులో తగిన గుణపాఠం ఈ దేశ ప్రజలు మహిళలు యువత విద్యార్థులు బుద్ధి చెప్తారని తెలియజేశారు. అలాగే భారత రాజ్యాంగాన్ని మార్చడం కొరకు మోడీ ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాను ఈ సందర్భంగా తెలియజేశారు. దేశ ప్రజలకు అన్యాయం చేస్తే వామపక్ష పార్టీలుగా పోరాటంలో ముందుండి కొట్లాటకు సిద్ధపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్ మరియు మండల నాయకులు బండారి చందు, దొమ్మటి శ్రీహరి, గుంటి బీరయ్య, శనిగరం శ్రీనివాస్, జుట్టు పవన్, బండారి రవి, ఇరుమళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు



## పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. 12 మంది అరెస్ట్

**మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో)**

మిర్యాలగూడ, ఆగస్టు 9: మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో పేకాట ఆడుతున్న స్థావరంపై మిర్యాలగూడ రూరల్ పోలీసులు ఆదివారం సాయంత్రం దాడి నిర్వహించారు. గ్రామంలోని కంసాలి మణెమ్మకు చెందిన పాత ఇంటిలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేశారు.ఈ దాడిలో పేకాట ఆడుతున్న 12 మందిని పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.6,600 నగదు, 12 సెల్ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్లు, పేకాటకు ఉపయోగించిన న్యూస్పేపర్ షీట్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువులతో పంచనామా నిర్వహించి, నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ రూరల్ పోలీసులు హెచ్చరించారు.

## వయస్సుతో సంబంధం లేకుండా చేనేత కళాకారుల దంపతులకు చేయుత పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
### చేస్తున్న పల్లెర్ల చేనేత సహకార సంఘం కార్యదర్శి గుర్రం శ్రీనివాస్

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల చేనేత సహకార సంఘం కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో వయసుతో సంబంధం లేకుండా చేనేత వృత్తి మీద ఆధారపడిన చేనేత కళాకారుల దంపతులు ఇద్దరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి విజ్ఞప్తి చేశారు . చేనేత కళాకారుల దంపతులల్లో భర్తకి ఇచ్చి భార్యకి ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు . ఇద్దరూ సమానంగా చేనేత వృత్తి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న తరుణంలో ఇంటి యజమానికి మాత్రమే ఇస్తే సరిపోదని అన్నారు . మగ్గాన్ని ఇద్దరూ నేస్తున్నారు కాబట్టి వారి ఆరోగ్యాలు తొందరగా క్షిణించి పోయి అనారోగ్యాలకు గురిఅవుతున్నారని వారికి ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పిస్తే చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇచ్చినట్లు అవుతుందని అన్నారు . చేనేతకి గిట్టుబాటు లేక కుటుంబ పోషణ భారమై చేనేత కళాకారులు అప్పుల పాలు అవుతున్నారని తెలియజేస్తూ ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని చేనేత దంపతులు ఇద్దరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు .

## కవ్వంపల్లికి స్వాగతం పలికిన వికెఅర్

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , 09**



: విదేశీ పర్యటన ముగించుకొని ఆదివారం రోజు స్వదేశానికి విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , మరియు అంకిత్ మల్టీ స్పెషాలిటీ ఎండి డాక్టర్ కవ్వంపల్లి అనురాధను హైదరాబాద్ లోని విమానాశ్రయంలో కలిసి స్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్

## సెప్టెంబర్ 1లోపు CPS రద్దు చేయాలి
### 2003 ణూజ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి
### PRజను వెంటనే అమలు చేయాలి:ౕా=ుఖ యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 9:**



రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం సెప్టెంబర్ 1, 2026లోపు పరిష్కరించాలని ౕా=ుఖ యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం మెదక్లో ఆయన మాట్లాడుతూ.. జూూను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 ణూజ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నౕా=జను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, నిర్ణీత గడువులోగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, ౕా=ుఖ యూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని ఎల్. మల్లారెడ్డి హెచ్చరించారు.ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సుభాష్ రెడ్డి, నందరం రఘుబాబు, నరేందర్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల మరణంతో దిగ్భ్రాంతి సుదర్శన్ రెడ్డి ఇంటికి చేరిన కేసీఆర్
### దారి పొడుగునా ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ కార్యకర్తలు
### నల్లబెల్లిలో సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని ఓదార్పు
### బీఆర్ఎస్ శ్రేణులకు పెద్ద దిక్కును కోల్పోయాం కేసీఆర్

**గజ్వేల్ ఆగష్టు 09మీడియా టూ డే**



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ సీనియర్ నేత స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం బి ఆర్ ఎస్ శ్రేణులకు, తమ కుటుంబాన్నీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ క్రమంలో శోకాతప్తంగా ఉన్న పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుండి నర్సంపేటకు రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. దారి పొడుగునా బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కేసీఆర్ కు అభివాదం తెలిపారు. వారికి అభివాదం చేస్తూ కేసీఆర్ నర్సంపేట వైపుగా తరలి వెళ్లారు. నర్సంపేట నియోజకవర్గం లోని పెద్ది స్వగ్రామం నల్లబెల్లికి చేరుకున్న అనంతరం సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంట ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, యాదవరెడ్డి, శంభీపూర్ రాజు, శేరి సుభాష్ రెడ్డి, క్రాంతి కిరణ్ తదితరులు ఉన్నారు.

## రామంతాపూర్ చిన్నచెరువు కట్ట కింద ఉన్న శ్రీ శ్రీ శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల పండుగ సంబురాలు

### అమ్మవారి పూజాకార్యక్రమం లో పాల్గొన్న బాపట్ల పుష్పలత



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 09:**
ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం రామంతాపూర్ చిన్నచెరువు కట్ట కింద ఉన్న పురాతన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో వైభవంగా అమ్మవారికి భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించించారు.పదకొండు సంవత్సరాల క్రితం ఈ దేవాలయంలో అమ్మవారి విగ్రహం ఇప్పించిన దాత స్వర్గీయ బిక్షపతి గారి కుటుంబ సభ్యులకు సన్మానం చేసిన అర్జున్, మధు మరియు బాపట్ల పుష్పలత. ఈ కార్యక్రమంలో ఈ దేవాలయ చైర్మన్ యాదగిరి మరియు కుటుంబసభ్యులు స్థానికులు పాల్గొన్నారు.బోనాల పండుగ అనేది తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ఆషాఢ మాసంలో మహాకాళి అమ్మవార్లను (పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ తదితరులు) పూజిస్తూ అత్యంత వైభవంగా జరుపుకునే జానపద సంప్రదాయ రాష్ట్ర పండుగ. 'బోనం' అనగా భోజనం లేదా నైవేద్యం అని అర్థం. అమ్మవారికి కృతజ్ఞతగా మహిళలు వంటకం సమర్పిస్తారు. ప్రతి సంవత్సరం శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగ వైభవంగా జరుగుతుంది.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం.




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9):**
యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు.అచ్చంపేట తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామా మల్లయ్య ఆధ్వర్యంలోఅచ్చంపేట పట్టణంలో రాజీవ్ గాంధీ చౌక్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జెండా ను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి , స్వీట్ లు పంచి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూయువతను రాజకీయాల్లో భాగస్వామ్యం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.యువతే దేశ భవిష్యత్తు అని, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం, అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, విద్యార్థులు, తదితరులు మారిపోతున్నారు పాల్గొన్నారు.

## శాకంభరీ దేవి అలంకరణలో అడెల్లి అమ్మవారు

### - భక్తులను మురిపించిన శ్రీనివాస శర్మ అలంకరణ



**మీడియా టుడే ఆగస్టు 09 సారంగాపూర్ :**
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రం అడెల్లి పోచమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారు శాకంభరీ దేవిగా దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ అర్చకులు మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి టమాటా, వంకాయ, బెండకాయ, సొరకాయ, నిమ్మకాయలు, క్యారెట్ మరియు వివిధ రకాల ఆకుకూరలతో రంగురంగుల మాలలుగా తీర్చిదిద్దారు.లోకకళ్యాణం కోసం, పంటలు బాగా పండి పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ఈ శాకంభరీ అలంకారం చేసినట్లు అర్చకులు శ్రీనివాస శర్మ తెలిపారు. ?ఆషాఢ మాసంలో అమ్మవారిని ఈ రూపంలో దర్శించుకుంటే సకల పాపాలు తొలగి, సమస్త శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు అమ్మవారి దివ్య మంగళ రూపాల్ని దర్శించుకుని తరించిపోయారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఎస్ వి అకాడమీ ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన బోనాలు సంబరాలు

### పోతరాజు విన్యాసాలు కోలాట నృత్యాలు ఆహుతులని అలరించాయి

**మీడియా టుడే ఎర్రుపాలెం:**
బోనాల పండుగ సంబరాలను అంగరంగ వైభవంగా ఎస్ వి అకాడమీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఎస్వీ ఆకాడమీ ప్రిన్సిపాల్ తండా సతీష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులచే పోతరాజుల వేషధారణలు, కోలాట విన్యాసాలతో అంబరాన్ని అంటే సంబరాలను ఆహుతులను అలరింప చేశాయి . ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో నిర్వహించుకునే తెలంగాణ బోనాల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆదిశక్తి, పరాశక్తి అయిన మహంకాళి అమ్మవారి ఆశీస్సులు మన అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు చేత విచిత్ర వేషధారణతో భారీ ప్రదర్శన నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మిరియాల శ్యాం ప్రసాద్, గౌరవ సలహాదారు గిరి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే ప్రత్యేక కృషితో నేటి నుండి కాలువకు నీరు విడుదల

### తప్పులు చేసిన వారే మళ్లీ రైతులను రెచ్చ కొ గొడుతున్నారు

### విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 09**
తప్పులు చేసిన వారే రైతులను రెచ్చగొడుతున్నారని రైతుల సాగునీటి కష్టాలకు బిఆర్ఎస్ పాపమే కారణమనిగత ప్రభుత్వ హయాంలో తీసుకున్న తప్పుడు నిర్ణయాలే నేడు రామప్ప నుండి వచ్చే గ్రావిటీ కెనాల్ కు మరణ శాసనం అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోదావరి జలాలు రామప్ప చెరువులో 28 ఫీట్లకు చేరిన తర్వాతనే తూము ద్వారా గ్రావిటీ కెనాల్ నుండి వంగపల్లి వాణి చెరువు నిండిన తర్వాత గణపసముద్రంలోకి వచ్చే విధంగా నిర్ణయం తీసుకున్న గత ప్రభుత్వ నాయకులే నేడు నిరంతరం ప్రజల కొరకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ పై విమర్శలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించడమేనని విమర్శించారు. ఒకసారి చెరువు నిండితే మూడు పంటలు పండే గణప సముద్రం ఆరు మండలాలకు త్రాగునీరు అందించే మిషన్ భగీరథ పుణ్యమా అని ఆయకట్టు రైతులకు నీరు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటెక్ వెల్ నిర్మాణం దశలో ఆయకట్టు రైతులకు 25 ఫీట్ల రిజర్వాయర్ నీళ్లు ఉంచి గ్రావిటీ కాలువ ద్వారా వచ్చే మిగతా నీటిని ఆరు మండలాల తాగు నీటి అవసరాలకు వినియోగిస్తామని గణపురం ఆయకట్టు రైతులను నమ్మించి మోసం చేశారని,గ్రావిటీ కెనాల్ కు రామప్ప చెరువు 24 ఫీట్ల నీరు ఉన్నప్పటినుండి వచ్చే విధంగా ఎలాంటి నిర్ణయాలు చేయలేదని అలాంటివారు ఈరోజు రైతులను రెచ్చగొట్టడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. అయినప్పటికీ ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ ప్రత్యేక చొరవతో రెండు జిల్లాల కలెక్టర్లను సమన్వయం చేస్తూ రామప్ప చెరువు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా నీరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని,అదే క్రమంలో వ్యవసాయ పనులు సాగేందుకు కాలువల ద్వారా సోమవారం నీటి విడుదల చేస్తున్నట్లు రైతులందరూ గమనించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి వర్షాభావ పరిస్థితులు సంభవించినా ఆయకట్టు రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఎమ్మెల్యే జిఎస్ఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ దూడపాక శంకర్, నాయకులు తాళ్లపల్లి భాస్కర్ రావు,చోటేమియా, ముత్యాల రాజయ్య,చింతిరెడ్డి సమ్మిరెడ్డి, దుగ్యాల నారాయణరావు, గుర్రం తిరుపతి గౌడ్,,ఆవుల రవి,లక్ష్మారెడ్డి, గంధం మల్లేష్, బూర రాజగోపాల్,నారగాని మోహన్,, వడ్ల యాదగిరి, పశ్చిమట్ల స్వామి, సైదులు,బోడిగే శివ, మచ్చిక రక్షిత్,శివరాత్రి సారయ్య,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బీరం

### క్యాన్సర్, గుండె వ్యాధితో బాధపడుతున్న కుటుంబాలకు మనోధైర్యం

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ ఆగస్టు 9:**
చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పర్యటించారు. గ్రామానికి చెందిన పలువురు అనారోగ్య బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యం కల్పించారు.గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఉల్పాల శివమ్మను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన అంకుర్ భాస్కర్‌రెడ్డి ఇటీవల గుండెకు సంబంధించిన చికిత్సచేయించుకోవడంతో ఆయనను పరామర్శించారు .చిన్నారులకు ఆశీస్సులుఅనంతరం జగదీష్ ఆహ్వానం మేరకు వారి కుమార్తె సహస్ర పుట్టుచీర వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే శ్రీను--చందన దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమార్తెలు రాజేశ్వరి, శ్రావ్యల పుట్టుచీర వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బీరం హర్షవర్ధన్‌రెడ్డి గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసీ వెంకటరమణమ్మ, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్‌శేఖర్‌యాదవ్, మాజీ సర్పంచ్ రంజిత్‌కుమార్, తిరుపాల్, మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య, వార్డు సభ్యులు సత్యనారాయణ, మద్దిలేటి, శ్రీధర్‌రెడ్డి, వంశీ, రత్నారెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు

## డ్రగ్స్ అక్రమ రవాణాపై యాదాద్రి- భువనగిరి పోలీసుల భారీ ఆపరేషన్

### బీబీనగర్ పోలీసులు -- ఎస్ఓటీ సంయుక్త ఆపరేషన్‌లో నలుగురు నిందితుల అరెస్ట్

### రూ.54 కోట్ల విలువైన 27 కిలోల మెఫెడ్రోన్ స్వాధీనం



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు09/మీడియా టుడే:**
యాదాద్రి-భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా బీబీనగర్ పోలీసులు మరియు ఎస్ఓటీ యాదాద్రి-భువనగిరి పోలీసులు సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో 27 కిలోల నిషేధిత మెఫెడ్రోన్ డ్రగ్‌ను, సుమారు రూ.54 కోట్ల విలువైన మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకుని, అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు 08.08.2026న కొండమడుగు గ్రామ శివారులో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, వీఎం-49-జెఔ-1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారును పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. వాహనంలో 27 కిలోల మెఫెడ్రోన్‌తో పాటు డ్రగ్ తయారీలో ఉపయోగించే సుమారు 40 కిలోల అసిటోన్ లిక్విడ్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.నా1. చేతన్ మధుకర్ మెశ్రామ్, వయస్సు 49 సంవత్సరాలు, నాగ్‌పూర్, మహారాష్ట్ర. డ్రగ్ తయారీకి ఆర్గనైజర్ మరియు ఆర్థిక సహకారం అందించిన వ్యక్తి.నా2. ముజామల్ హక్, వయస్సు 25 సంవత్సరాలు, మారిగావ్, అస్సాం.పాత్ర: డ్రగ్ తయారీలో సహకరించిన వ్యక్తి.నా3. ఆకాశ్ అశోక్ గవాండే, వయస్సు 31 సంవత్సరాలు, నాగ్‌పూర్, మహారాష్ట్ర.పాత్ర: డ్రగ్ అక్రమ రవాణాలో సహకరించిన వ్యక్తి.నా4. ఉపద్రష్ట రమణ మూర్తి, వయస్సు 65 సంవత్సరాలు, చందానగర్, హైదరాబాద్.పాత్ర: వేటుకూరి ల్యాబ్స్ ఇన్‌చార్జిగా వ్యవహరించిన వ్యక్తి.పరారీలో ఉన్న నిందితులు:నా5. ఎం.డి. అయూబ్ అలీ -- అస్సాంల్యాబ్ ఏర్పాటు, ముడి పదార్థాల సమీకరణ మరియు కెమిస్ట్‌ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర.నా6. చందా ప్రదీప్ ఠాకూర్ -- నాగ్‌పూర్‌డ్రగ్ పెడ్లర్.నా7. గోపాల్ సిర్పట్ పటేలియా -- నాగ్‌పూర్‌డ్రగ్ పెడ్లర్.నా8. యేటుకూరి రామరాజు వేటుకూరి ల్యాబ్స్ యజమాని, పీర్జాదిగూడ, మేడిపల్లిల్యాబ్ యజమాని. పరారీలో ఉన్న నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయిస్వాధీనం చేసుకున్నవి:- 27 కిలోల మెఫెడ్రోన్ -- సుమారు రూ.54 కోట్ల విలువ- 40 కిలోల అసిటోన్ లిక్విడ్- 06 సెల్‌ఫోన్లు- వీఎం-49-జెఔ-1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారు- వేటుకూరి ల్యాబ్స్‌లోని రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ మరియు ఇతర డ్రగ్ తయారీ పరికరాలుకేసు వివరాలు :నిందితులను విచారించగా, 05.08.2026 నుంచి 07.08.2026 వరకు కొండమడుగు గ్రామంలోని వేటుకూరి ల్యాబ్స్‌లో ఇతర సహచరుల సహకారంతో మెఫెడ్రోన్‌ను అక్రమంగా తయారు చేసినట్లు వెల్లడించారు. తయారు చేసిన డ్రగ్‌ను కొండమడుగు నుంచి నాగ్‌పూర్‌కు తరలించి అక్కడ పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితుల సమాచారం మేరకు పోలీసులు వేటుకూరి ల్యాబ్స్‌కు వెళ్లి తనిఖీ చేయగా, డ్రగ్ తయారీలో ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం కంపెనీని చట్ట ప్రకారం సీజ్ చేయడానికి చర్యలు తీసుకోబడతాయి.ఈ మొత్తం ఆపరేషన్‌ను ఎన్డీపిఎస్ చట్టంలోని నిబంధనలను పాటిస్తూ, పంచుల సమక్షంలో మరియు చట్టపరమైన విధానాలను అనుసరిస్తూ నిర్వహించారు.అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ సందేశం: "యాదాద్రి-భువనగిరి జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా మరియు విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం మనందరి బాధ్యత. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలి. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం."ఈ ఆపరేషన్ బి. శ్రీనివాస్ నాయుడు,ఎస్డీపిఓ--యాదాద్రి డివిజన్, ఇన్‌చార్జ్ భువనగిరి డివిజన్ వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. ఆపరేషన్‌లో టి. ప్రవీణ్ బాబు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్ఓటీ యాదాద్రి-భువనగిరి, ఎం. ప్రభాకర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్,ఎస్. కృష్ణయ్య, ఎన్. రమేష్, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యాదాద్రి- భువనగిరి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు అని ఎస్పీ అన్నారు.

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

### అనాథ చిన్నారులకు అన్నదానం నిర్వహించిన చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 9:**
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మీ మేడం జన్మదినాన్ని పురస్కరించుకుని పవిత్ర పుణ్యక్షేత్రమైన వారణాసిలో అనాథ చిన్నారులకు అన్నదానం నిర్వహించారు.జన్మదిన వేడుకలను ఆడంబరాలకు దూరంగా సేవా కార్యక్రమంతో నిర్వహించడం అభినందనీయమని పురపాలక వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ అన్నారు.ఆపదలో ఉన్న చిన్నారులకు అన్నం పెట్టి వారి ఆకలి తీర్చడం ద్వారామానవ త్వాన్ని చాటిచెప్పారని పేర్కొన్నారు.స మాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం, సేవా కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా లక్ష్మీ మేడం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని గోశిక వినయ్ కుమార్ తెలిపారు. పవిత్రమైన వారణాసి క్షేత్రంలో అనాథ చిన్నారులకు అన్నదానం చేయడం మరింత విశిష్టమైన సేవా కార్యక్రమమని అన్నారు.భగవంతుని ఆశీస్సులతో కోమటిరెడ్డి లక్ష్మీ మేడంకి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని ఆయనఆకాంక్షించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మీ మేడంకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# సంఘ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 8:**

రాయికల్ మండలం భూపతిపూర్ పద్మశాలి సేవా సంఘ భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం సంఘ నిర్మాణానికి సహకరించిన దాతలను, సంఘ పెద్ద మనుషులు, అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐక్యతతోనే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని... పద్మశాలీలు ఐక్యత చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘ అధ్యక్షుడు కట్కం సతీష్, మున్సిపల్ చైర్మన్ కట్కం రవి, మిత్ర హాస్పిటల్ డాక్టర్ వాసాల శ్రీధర్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ కట్కం రాజేశం, రాయికల్ పద్మశాలి సేవా సంఘం యువజన సంఘం అధ్యక్షులు బోగ రాజేశం, సామల్ల సతీష్, పాక్స్ ఛైర్మెన్ ముత్యం, పద్మశాలి నాయకులు జక్కుల రవీందర్, బొగ సత్తయ్య, వాసాల రమేష్, వెంకటాద్రి మధు, ప్రసాద్, మహేష్, రమేష్, రాజు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# యువతే కాంగ్రెస్ పార్టీకి బలం



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 9:**

యువతే కాంగ్రెస్ పార్టీకి బలం అని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రాజేష్ అన్నారు. రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద ఆదివారం 66వ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భీరం రాజేష్ మాట్లాడుతూ దేశంలో యువతకు రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాడుతోందన్నారు. యువతను చైతన్యవంతం చేయడంతో పాటు ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బలుసు సాయికుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్నే భూమరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివకుమార్, కో-ఆప్షన్ ఇర్ఫాన్, యూత్ నాయకులు పడిగేల నరసింహ, కొత్తపెల్లి అరవింద్, ఇప్ప శ్రీకాంత్, కటకం సాయి, నివాస్, అబ్బాస్, రమేష్, సంజీవ్, కసావేని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 9:**

మెట్పల్లి పట్టణంలోని గోసంగి సంఘ భవనంలో రాష్ట్ర గోసంగి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్యాల సాయిచరణ్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా మామిడిపెల్లి అనిల్, గౌరవ సలహాదారులుగా వేల్పుల విరస్వామి, దొడ్డి దేవయ్య, గౌరవ అధ్యక్షులుగా నేరళ్ళ వినోద్, రాయికల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కలమడుగు రమేష్, ఉపాధ్యక్షులుగా నేరెళ్ల లక్ష్మినారాయణ, చిట్టాపూర్, పానుగంటి రాజేష్, జైన ప్రధాన కార్యదర్శిగా కలమడుగు రాకేష్, బిర్పూర్ అధికార ప్రతినిధిగా ములుగు వెంకటేష్, రాయికల్ కోశాధికారిగా నిషాని శంకర్, కోరుట్ల ప్రచార కార్యదర్శిగా సంపతి రాజేందర్, సిర్పూర్ కార్యవర్గ సభ్యులు అంకమల్ల కొమురయ్య, సూరం గంగన్న, సొరపాక జానయ్య, సొరపాక మల్లయ్య, మరి రాజయ్య, తోటపల్లి సురేష్, పురుషోత్తం, వెంకటనర్సయ్య, సంపతి నరేందర్, రాయికంటి భూమేష్, నిషాని నారాయణను ఏకగ్రీవంగా



ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదాసు అరుణ్ కుమార్, కోశాధికారి అంకమల్ల రమేష్, అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 280 వారాలుగా నిరంతర అన్నదానం

## సంగెం చారిటబుల్ ట్రస్ట్ సేవలకు నిదర్శనం



ఆదిలాబాద్: పేదలు, నిరుపేదలకు అండగా నిలుస్తూ సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరంతర అన్నదానం కార్యక్రమం ఆదివారంతో 280 వారాలకు చేరుకుంది. ప్రతి వారం క్రమం తప్పకుండా అన్నదానం నిర్వహిస్తూ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ఈ వారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ అంబయ్య పాల్గొన్నారు. పేదలకు స్వయంగా అన్నదానం చేసి, సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 280 వారాలుగా నిరాటంకంగా కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు, న్యాయవాది డాక్టర్ సుధీర్ కుమార్ సంగెం మాట్లాడుతూ పేదలకు ఆహారం అందించడాన్ని సామాజిక బాధ్యతగా భావించి అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకరించండి

## వరంగల్ ఎంపీ కడియం కావ్యకు రిటైర్డ్ ఉద్యోగుల వినతి.

**తొర్రూరు, ఆగస్ట్ 9 (మీడియా టుడే)**



తొర్రూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తొర్రూరు మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధి బృందం ఆదివారం వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను కలిసి వినతిపత్రం అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూరు మండల శాఖ అధ్యక్షుడు ఇట్టే సోమారెడ్డి నేతృత్వంలో అసోసియేట్ ప్రెసిడెంట్ మన్నూరు కోటయ్య, దీకొండ వీరభద్రం, ఆర్థిక కార్యదర్శి బోడ బాలాజీ, గట్టు సోమయ్య తదితరుల ప్రతినిధి బృందం వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్యను ఆమె క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకం కలిసి తమ సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల సౌకర్యం కోసం వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా సబ్ ట్రెజరీ ఆఫీస్, అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు ఈ వినతిపత్రంలో ఎంపీ ని కోరారు. అలాగే తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్మించిన తమ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనం అభివృద్ధి పనుల కోసం కూడా సహకరించాలని వారు ఎంపీ కడియం కావ్యను అభ్యర్థించారు.

# ఘనంగా తీజ్ పండుగను నిర్వహించిన మహిళలు



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 9 :**

మాక్లూర్ మండలం అమ్రద్ తండాలో బంజారా సోదరులు తీజ్ పండుగను అంగరంగ వైభవం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పెళ్లి కాని గిరిజన యువతులు మంచి వరుడు లభించాలని కోరుకుంటూ ఈ పండుగను ఆచరిస్తారు. తీజ్ పండుగ తీజ్ అనగా గోదుమ మొలకలు అని అర్థం, బంజారా గిరిజన యువతులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే పండగ తీజ్ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీడిసి సభ్యులు, గ్రామ సర్పంచ్ మాలోవత్ నందిని సంతోష్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 09**



కీసర పోలీస్ పరిధిలోని రాంపల్లి గ్రామంలో బస్టాండ్ వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైందని కీసర పోలీస్ లు తెలిపారు.ఆదివారం ఉదయం సుమారు 40- 50 సంవత్సరాలు వయసుగల మహిళా మృతదేహం కనిపించిందని సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించామని వారు పేర్కొన్నారు.

# గోరింటాకు గాజుల పండుగ వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 8:**

రాయికల్ పట్టణంలోని కేశవనగర్ పద్మశాలి యువజన సంఘము ఆధ్వర్యంలో ఆషాఢ మాసం సందర్భంగా గోరింటాకు గాజుల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గోరింటాకు పెట్టుకుని, గాజులు ధరించి ఆటపాటలతో సందడి చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో వేడుకలు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు ఎలిగేటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొమ్మకంటి నాగరాజ్, ప్రధానకార్యదర్శి గంట్యాల ప్రవీణ్, కోశాధికారి మామిడాల మహేష్, ఆడెపు నర్సయ్య, కౌన్సిలర్లు ఎలిగేటి లతిక అనిల్, వేముల మౌనిక రాము తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఆర్యవైశ్య కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం




**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 9:**

రాయికల్ పట్టణంలోని పివిఎస్ గార్డెన్ లో ఆదివారం పట్టణ ఆర్యవైశ్య కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా ఆనందం, ప్రధాన కార్యదర్శిగా చింత అశోక్, కోశాధికారిగా అనంతల సంపత్, పిఆర్ఓగా చంద జనార్ధన్, కల్చరల్ సెక్రెటరీగా బోలుసాని ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి, రాష్ట్ర మహాసభ కార్యదర్శి కొత్త సురేష్, జిల్లా మాజీ అధ్యక్షులు పుల్లూరీ సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, నాయకులు గన్నే రాజిరెడ్డి, మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ఎలగందుల వీరేశం, ఎలగందుల సత్యనారాయణ, కూరగాయల రవికుమార్, పిప్పరి జగన్మోహన్, చింత శివకుమార్, లింగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

## పెద్ద ఎత్తున హాజరైన బంధుమిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు - ఐక్యమత్యంతో రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి..

**చిగురుమామిడి మండల రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 09**

చల్లగా చూడు పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు,శివ సత్తుల పూనకాలు, యువకుల కేరింతలు,బైండ్ల వారి నృత్యాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. రెడ్డి సంఘం సభ్యులంతా ఐక్యమత్యంతో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,భవిష్యత్తులో మరింత వైభవంగా బోనాల పండుగను నిర్వహిస్తామని రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంధి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షులు దేవసాని శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి కాంతాల అజేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు కంది లక్ష్మారెడ్డి, ఇనుగాల ఐలారెడ్డి,జగ్గారెడ్డి,కంతాల శ్రీధర్ రెడ్డి,దొనపాటి కృష్ణారెడ్డి,కూతురు చంద్రారెడ్డి,కూతురు ప్రభాకర్ రెడ్డి,పాకాల రాజిరెడ్డి,సంధి రాంరెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,కూతురు శరబద్దన్ రెడ్డి,కాంతాల చిన్నవెంకటరెడ్డి,కూతురు రవీందర్ రెడ్డి,కూతురు సంపత్ రెడ్డి,ప్రముఖ సివిల్ కాంట్రాక్టర్ దేవసాని కిరణ్ కుమార్



రెడ్డి,హుస్నాబాద్ కిసాన్ సెంటర్ ఓనర్ కాంతాల రాజేందర్ రెడ్డి,చింతల భరత్ రెడ్డి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 40 ఏళ్లకే ముగిస్తున్న చెంచుల జీవితం

## నల్లమల అటవీ ప్రాంతంలో చెంచుల దినస్థితి.



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 9):**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో నివసిస్తున్న చెంచుల పరిస్థితి దీని ఆతే దీనంగా మారింది 47 ఏళ్ల వయసులోనే చెంచుల జీవితం ముగిస్తుంది. నేడు ఆదివారం ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన చెంచుల పరిస్థితి దీనాతి దినంగా మారింది. చుంచుల పరిస్థితి వారి జీవనం ప్రస్తుతం ఆందోళనకరంగా మారింది. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా బాహ్య ప్రపంచానికి దూరంగా కనీస మాలిక వసతులు లేక నల్లమల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచుల పరిస్థితి ఆందోళనగా మారింది. వారి జీవన కాలం అత్యల్పంగా మారింది. సగటు మానవుని వయసు 65 నుంచి 70 సంవత్సరాల వరకు ఉండగా అమ్రాబాద్ మండలం లోతట్టు అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న చంచుల సగటు ఆయుష్ 40 నుంచి 50 వరకు ముగుస్తుంది. అందుకు కారణం తీవ్రమైన పౌష్టికాహార లోపం సకాలంలో సరైన వైద్యం అందక పోవడం రక్తహీనత అనేమియా క్షయ టీబి వంటి వ్యాధుల బారిన పడటంతో పాటు సరైన తాగునీరు అందుబాటులో లేకపోవడమే ఎందుకు ప్రధాన కారణం అని గణాంకాలు చెబుతున్నాయి.

**అంతరించిపోతున్న చెంచుల జనాభా:-**

నల్లమల అటవీ ప్రాంతం ఆయన అమ్రాబాద్, మననూర్,అప్పాపూర్, బౌ రాపూర్,కుడిచింతల బయలుఓ తదితర లోతట్టు అటవీ ప్రాంతంలో గల చెంచుపేటలో నివసిస్తున్న చెంచుల జనాభా ఏటేటా ఘన నియంగా క్షణిస్తోంది. ప్రభుత్వం ప్రణాళికలు కల్పిస్తున్నట్లు చెబుతున్న వారికి నిరుద్దైన వైద్యం, ఉపాధి, సౌకర్యాలు అందడం లేదు ప్రాథమిక అవసరాలు తీరక మౌలిక వసతులు లేక చెంచు ఆదివాసి జాతి రోజురోజుకు అంతరించిపోయే ప్రమాదం ఉంది.

**చెంచుల జీవనానికి ప్రత్యేక ప్రణాళికలు అవసరం:-**

కేవలం ఆదివాసి దినోత్సవం రోజున వేడుకలు నిర్వహించడమే కాకుండా చెంచు తెగ సంస్కృతిని, హక్కులను మరియు వారి మనవడను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని, లోతట్టి చెంచు పెంటలకు ప్రత్యేక ఆసుపత్రులు మొబైల్ మెడికల్ యూనిట్లు, పౌష్టిక ఆహారం, పంపిణీ స్థానిక అటవీ ఉత్పత్తుల ఆధారిత, ఉపాధి కల్పన, వంటి మాలిక వసతులను మెరుగుపరచడం ద్వారా మాత్రమే ప్రాచీనతకు చెందిన చెంచు జాతిని రక్షించుకోగలమని ఆదివాసి గిరిజన సంఘాల నేతలు కోరుతున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103